ఆదివారము

Reg. No. M. 4479.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Founder: K. NAGESWARA RAO

Editor: S SAMBHU PRASAD

Vol. 1 * ANDHRA PATRIKA, MADRAS, SUNDAY, 30-8-42 * No. 13

315531

అసంతృప్తి కలుగజేసినది

—(*)—

లీగు తీర్మానంపై లీగు కార్యవర్గ సభ్యుని విమర్శ

జిన్నాగారు గొప్ప అవకాశాన్ని విడనాడిరను సూచన

అలహాబాదు, ఆగస్టు 29 —

స్టేట్ కాన్సిలులో ముస్లిమ్‌లీగుపార్టికార్యదర్శియు, అ. భా. ముస్లిములీగు కౌన్సిలులో సభ్యుడునగు సయ్యిద్ మహమ్మదు హుస్సేన్ గారీరీతిని ప్రకటన గావించుచున్నారు -

ప్రస్తుత సమయమున మహమ్మదీయుల కొక మార్గముచూపు టత్యవసరమైయుండి, నాల్గురోజులు దీర్ఘచర్చలుజరిపి, బొంబయిలో ముస్లిములీగు వర్కింగుకమిటివారుగావించిన నిర్ణయము అట్టిమార్గము చూపజాలక పోయెను. సదరు తీర్మానముపట్ల యెవ్వరికిని సంతోషము కలుగదు. దేశశాంతి కత్యవసరమగు సమస్యను పరిష్కరించుట కది యెంతమాత్రము తోడ్పడదు. నిద్రబోవుచున్న శిశువును ముద్దుపెట్టుకొనుట వలన తల్లికిగాని, బిడ్డకుగాని ఆనందము, కలుగ దను ప్రాతనుడి నది జ్ఞాపకము చెచ్చుచున్నది.

ప్రపంచమున కంతటికిని అసంతృప్తి

లీగువారి నిర్ణయమునకై ప్రపంచ మంతయు నెదురుచూచుచుండెను. లీగునిర్ణయము అందరికిని తీరని ఆశాభంగముకలిగించియుండవలెను, స్థితిగతులు చక్కబరచు గొప్ప అవకాశము లీగుకు కలిగియుండెను. ప్రపంచ చరిత్రలో చాల గొప్పస్థానమును చాల గౌరవనీయమ స్థానము నలంకరించు నవకాశము లీగుకు కలిగియుండెను బిటను ఇండియాలకు స్వాతంత్ర్యము కుదిర్చి దేశమునకు శాంతి చేకూర్చి, యుద్ధములో జయము కలుగుటకు లీగు తోడ్పడియుండవచ్చును.

తీర్మాన సారాంశము

ఏపార్టీతోనైనను రాజీపడుటకు ముందు మహమ్మదీయులకు పాకిస్థాను, స్వయంనిర్ణయాధికారము నొసంగవలెనని తీర్మానము కోరుచున్నది.

[illegible] యుద్ధప్రయత్నములతోను, కాంగ్రెసుతోనుగూడ సహాయ నిరాకరణము గావింపవలెనని తీర్మానము కోరుచున్నది.

కాంగ్రెసువారు సత్యాగ్రహోద్యమము జరుపుచుండగా, ప్రభుత్వమువారు నిర్బంధ విధానము సాగించుచుండగా మహమ్మదీయులారక చూచుచుండి తమపక్షమును యథాప్రకారము, శాంతముగా చేసుకొనవలెనని తీర్మానము చెప్పుచున్నది. లీగుస్థితి యిదివరకు మాదిరేయని తీర్మానము చెప్పుచున్నది. ఈమధ్య దేశములో నేమియు జరుగనట్లు లీగువారు వ్యవహరించిరి.

లీగువారు అధికారము కైకొని ప్రభుత్వము నేర్పరుచుచో తాముగూడ ప్రభుత్వములో కలియుదురని కాంగ్రెసు, గాంధిగారుగూడ చెప్పియుండిరి. హిందువులు, మహమ్మదీయులు తమ విభేదములను తొలగించుకొనచో ప్రభుత్వమువారు అధికారమును భారతీయుల హస్తగతము చేయకతప్పదు. స్వయంనిర్ణయాధికారమును బ్రిటిషు ప్రభుత్వమువారుగూడ అంగీకరించియుండిరి. కాంగ్రెస్ సూచనల నంగీకరించి, లీగువారు ముందడుగు వేసినచో కాంగ్రెసువారుగూడ స్వయంనిర్ణయాధికారము నంగీకరించి యుండెడివారని నేను నమ్ముచున్నాను. ఏవైన స్వల్పవివాదములున్నచో వివిధపార్టీలవారు రాయబారములు జరిపి, వానిని పరిష్కరించుకొనవచ్చును. దేశములో నేర్పడిన ఉపద్రవకరమైన స్థితిని తొలగించుటకు లీగు యేమి చేసినది? ఏమియు చేసియుండలేదు. ఈ సమయమున నెవ్వరైనను ఊరక చూచుచు కూరుచుండ వీలగునా? దేశములో లారీచార్జీలు, కాల్పులు, రైళ్లు రాకపోకలకు నిరోధము, ప్రభుత్వ ఆస్తికి నష్టము, ప్రభుత్వోద్యోగుల మరణము, ప్రజలమరణము, సాముదాయక జరిమానాలు, ఇతర కఠినచర్యలు మహమ్మదీయులకు నష్టము కలుగజేయవా? దేశములో నేర్పడిన విషమస్థితిని లీగుసభ్యులందరు విచారించి ఒక నిశ్చితమైన కార్యపద్ధతి నవలంబింపవలెనని కోరుచున్నాను. ప్రస్తుత సమయములో సరియైనదనిర్ణయము గావించుబాధ్యత మహమ్మదీయులపై కలదు ఈబాధ్యతను నిర్వర్తించుట కందరు జిన్నాగారికిని, లీగువారికిని తోడ్పడవలె నని విన్నవించుచున్నాను ప్రస్తుతస్థితిలో నెవ్వరు నూరకుండ వీలు లేదు. ఎవ్వరికైనను కష్టము కలిగించినచో, ఎవ్వరి ప్రతిష్ఠకైనను భంగము కలిగించినచో నేను క్షమాపణ కోరుచున్నాను. త్వరలో అ. భా. ముస్లిములీగుకౌన్సిలుసభ సమావేశము జరుపబడునని ఆశించుచున్నాను. (అ. ప్రె.)

అమెరికనులు ఆరుదీవుల నాక్రమించిరి

సాలమనుదీవుల యుద్ధ ఫలితము

జపానునావలకు విమానాలకు గొప్పనష్టము

వాషింగ్టను, ఆగస్టు 30:—

సాలమనుదీవులలో అమెరికనుసేనలు 6 దీవులను పూర్తిగా ఆక్రమించి అచట స్థిరముగా మకాము జేసియున్నవి.

జపానుసేనలు ఎక్కడెక్కడ అడుగుపెట్టి ఆక్రమించవలెనని యత్నించెనో అక్కడక్కడ జపానుసేనలు రూపుమాపబడెను.

జపానువిమాన నష్టం

సాలోమోను దీవులలో ఇంతవరకు 74 జపానువిమానాలు ధ్వంసంచేయబడినవి. ఉభయపక్షముల నౌకానష్టము యెంతవరకు కలిగెనో వివరములేవియు తిరిగి తెలియరాలేదు.

సాలోమాను దీవులలో ఆరింటిని అమెరికనులు ఆక్రమించినప్పటికిని, అచట అమెరికనులు పూర్తిగా విజయమును సాధించిరనుటకు వీలులేదు.

జపాను యుద్ధనావల నష్టము

సాలోమోను దీవులవద్ద ఒక జపాను డిస్ట్రాయరునావ ముంచబడెను. మరొక రెండు యుద్ధనావలు దెబ్బతీయబడెను. అమెరికను విమానాలు బాంబులు వేయుటవల్ల ఆ జపాను నావలకు నష్టము కలిగెను.

సాలోమోను దీవులవద్ద గ్వాడలుకెనాలు దీవివద్ద 4 జపాను డెస్ట్రాయరునావలను ఆగస్టు 27 వ తేదిని అమెరికను విమానములు మునిగెను. ఆ 4 జపాను యుద్ధనావలలో ఒకటి చిన్నది మూడుపెద్దవి. ఈనావలలో ఆయుధసామగ్రుల సప్లయిలు కలవు. సాంటీ ఇసాబెల్ దీవిలోని జపానుసేనలకు ఆ సామగ్రులు పోవుచుండవచ్చును. ఒక పెద్దజపాను డెస్ట్రాయరునావ యీఅమెరికను విమానములచే ముంచివేయబడెను. మరొక రెండు డెస్ట్రాయరునావలకు చాలా పెద్దదెబ్బ తగిలెను. అవి బాగా చెడిపోయెను.

యొత్తం జపానుడిస్ట్రాయరుల నష్టం

గతి డిసెంబరుమాసంలో పెరల్ హార్బరు మీద మొట్టమొదటిసారిగా జపానువారు దండెత్తినానాటినుండియు నేటివరకు మొత్తం 24 జపాను డెస్ట్రాయర్లు ముంచివేయబడెను 8 బహుశః మునిగియుండవచ్చు నని లెక్కతేలింది.

జపానువారివి మొత్తం 132 యుద్ధనావలు ముంచబడెనని తెలియుచున్నది.

సాలోమోనుదీవులవద్ద యుద్ధం ఆరంభమైననాటినుండి నేటివరకు ముంచబడినవి గాని చెడగొట్టబడినవి గాని జపానువారివి 15 నావలు (అన్నిరకాలవి) లెక్క తేలుచున్నవి.

ఈజిప్టు యుద్ధము

కైరోపై బాంబులు

[illegible] జపాను [illegible] విమానములు [illegible]

టొబ్రూకుపై బ్రిటిషు విమానదాడి

కైరో, ఆగస్టు 29.—

మధ్యప్రాచ్యముల సమష్టి యుద్ధప్రకటన శనివారంనాడు యిట్లుగలదు:— ఆగస్టు 27 28 రాత్రి మన గస్తీవిమానాలు యుద్ధరంగమంతా తిరిగివచ్చినవి. శత్రు గస్తీవిమానాలు విమానదళాలు కనబడగానే ఎదిరించినవి. దక్షిణభాగమున ఫిరంగులు చెలరేగినవి. నిన్నను భూపైన్యాలనుండి ఎట్టి వార్త రాలేదు. మధ్యరంగమున మన ఫైటరు విమానాలు ఎల్ అలామీనువద్ద శత్రువాహనములపై బాంబులు వేసినవి. శత్రు చర్య లెక్కువయినవి. ఒక జంకరువిమానం అలెగ్జాండ్రియాకు పడమరను నిన్నరాత్రి కూల్చబడినది"

శనివారంనాడు కైరో ప్రాంతములందు బాంబులు పడినవి నల్గురు గాయపడిరి కొంచెం ఆస్థినష్టం కలిగినది. ఈజిప్టు దక్షిణభాగమున ఎక్కువగను ఉత్తరభాగమున కొద్దిగను హెచ్చరికలు చేయబడెను.

టొబ్రూకుపై దాడి

శుక్రవారం వెన్నెలరాత్రియందు రాయలు విమానాలు బరువైనవి తేలికవిగూడిపోయి టొబ్రూకురేవుపైని, నౌకలపైని తీవ్రమయిన దాడి సలిపినవి. మూడు నాల్గు స్టీమరులపై నూటిగ బాంబులు పడినవి. ఇతర బాంబుల వలన కల్గిన మంటలు 70 మైళ్ల దూరం వరకగుపడినవి. జట్టీలకు చేరువను, నీటిబిడ్డనను, పెట్రోలు కట్టడముల దగ్గరను బాంబులు పడినవి.

బార్డియాకు పడమర రోడ్డుపై మోటారులు పోవుచుండగ ఒక విమానం మరఫిరంగి ప్రేల్చెను.

డాబా ప్రాంతములందు అమెరికను విమానాలు నౌకాదళ విమానాలతో కలసి, అక్షరాజ్యాలవారి విమానాలు దిగేమైదానంపై బాంబులు వేసి చెడగొట్టింది. స్టోరులు, వర్క్‌షాపులు గూడా మండిపోయినవి టాంకులు, మోటారులపై గూడ యింకో దాడి జరిగింది. టాంకులకు చేరువగ చాల బాంబులు ప్రేలినవి.

జర్మనులపై దాడి

లండను, ఆగస్టు 29 —

నిన్నరాత్రి మన బాంబర్లు నూరెంబర్గు సారుబ్రోకెను నగరములపై దాడి చేసినవి జర్మను యుద్ధపరిశ్రమల కేంద్రమును నూరెంబర్గుపై ఎక్కువ తీవ్రమగు దాడి జరిగెను రెండు పూర్లలో పెద్ద మంటలు లేచినవి. మన బాంబరు విమానాలు 80 రాలేదు.

ఈ త్రిరి ఫ్రాంసుపైగూడ దాడి జరిగింది

స్టాలినోగ్రాడు వద్ద జర్మను పురోగమనం స్తంభించినది

శుక్రవారంనాడు జర్మను లొక్క అడుగైనా ముందుకు పోలేదు

మాస్కో, మధ్యరష్యారంగాలలో రష్యా విజయములు

మాస్కో, ఆగస్టు 30.—

శుక్రవారంనాడు స్టాలినోగ్రాడురంగంలోజర్మను లొక్క అడుగైనా ముందుకు పోలేదు. వేలకొలది జర్మనుసైనికులు రణరంగమున మరణించి పడియున్నారు. రష్యనుసేనల ఎదురుదాడి ఎక్కువగుచున్నది. జర్మనులకు క్రొత్తసేనలు వచ్చుచున్నవి.

కాకసస రంగము :

దక్షిణమున కాకససులో బిలాజ్టాకువద్ద జర్మను లొకవదిరి దాట యత్నింపగా వెనుకకు తరిమివేయబడిరి.

మాస్కోరంగం :

మాస్కోరంగంలో రష్యనుసేనల ఒత్తిడి ఎక్కువగా నున్నదని జర్మనురేడియోలో ప్రకటింపబడెను

మాస్కోరంగంలో జుకోవుసేనాని నాయకత్వమున రష్యనుసేనలు మరొక 6 గ్రామాలను తిరిగి పట్టుకొనెను.

స్టాలినోగ్రాడురంగం

మాస్కో, ఆగస్టు 29 —

స్టాలినోగ్రాడుకు వాయవ్యంగా ఒకచోట జర్మను టాంకుదళములు వెనకకు తరిమివేయబడెను. మరొకచోట జర్మను టాంకులున్ను మోటారు దళములున్ను రష్యనుసైనికశ్రేణిని భేదించుకొని ముందుకు వచ్చెను

స్టాలినోగ్రాడు మీదకు వచ్చుచున్న జర్మనుసేనలను రష్యనుసేనలుఅరికట్టి స్తంభింపజేయుచున్నవి. స్టాలినోగ్రాడువద్ద ఉన్న నందల [illegible] జర్మనులమధ్య [illegible] కలిగించినట్లు కనదళములు వచ్చిచేరుచున్నవి. రుమేనియనుడివిజను ఒకటివచ్చిచేరినది. ఈసేన స్టాలినోగ్రాడునుదాటి వాల్గానదీతీరము చేరుటకై చాలాచోట్ల ముందుకు చొచ్చుకొని వచ్చుచున్నది.

కోటెలింకోవద్ద

కోటెలింకోవో పట్టణమున యీశాన్యముగా ఒకశత్రుదళమును రష్యనులు వెనుకకు తరిమివేసిరి. 150 మంది జర్మనులు అచట మరణించిరి.

క్రాస్నోడారువద్ద

క్రాస్నోడారువద్ద ఒక కొండ శిఖరమును ఆక్రమించుటకై ఒక జర్మను పటాలము రాగా, ఆ జర్మను పటాలము తరిమివేయబడెను. వందలకొలది జర్మనులు మరణించిరి. మరొకచోట సముద్రతీరమునందలి రష్యను నావలలోని నావికాదళము మూలంగా వందలకొలది జర్మనులు మరణించిరి.

ప్రోక్లాదనయావద్ద

ప్రోక్లాదనయావద్ద పోరాటము జరుగుచున్నది. ఒక జర్మను పటాలము రూపుమాపబడెను.

లెనిన్‌గ్రాడు రంగము

లెనిన్‌గ్రాడు రంగములో గత 5 దినముల నుండియు జర్మనులు తాము గోల్పోయిన ప్రదేశములను తిరిగి ఆక్రమించుటకు చాలాప్రయత్నం చేసిరి. కాని రష్యనులచే వెనుకకు కొట్టబడిరి. ఒక శత్రుపటాలము పూర్తిగా నాశనము చేయబడెను. [illegible] జర్మనులు కలిగించినట్లు కనదళములు వచ్చిచేరుచున్నవి. రుమేనియనుడివిజను ఒకటివచ్చిచేరినది. ఈసేన స్టాలినోగ్రాడునుదాటి వాల్గానదీతీరము చేరుటకై చాలాచోట్ల ముందుకు చొచ్చుకొని వచ్చుచున్నది.

కోటెలింకోవద్ద

కోటెలింకోవో పట్టణమున యీశాన్యముగా ఒకశత్రుదళమును రష్యనులు వెనుకకు తరిమివేసిరి. 150 మంది జర్మనులు అచట మరణించిరి.

క్రాస్నోడారువద్ద

క్రాస్నోడారువద్ద ఒక కొండ శిఖరమును ఆక్రమించుటకై ఒక జర్మను పటాలము రాగా, ఆ జర్మను పటాలము తరిమివేయబడెను. వందలకొలది జర్మనులు మరణించిరి. మరొకచోట సముద్రతీరమునందలి రష్యను నావలలోని నావికాదళము మూలంగా వందలకొలది జర్మనులు మరణించిరి.

మధ్యరంగం

మధ్యరంగంలో రెజెవు మట్టుప్రక్కల ఇంటింటివద్దను రష్యనులు జర్మనులు యుద్ధము చేయుచున్నారు. జర్మనులు ఇచట ప్రతి ఇంటిని ఒక కోటవలె ఫిరంగులతో అమర్చిరి. రెజేవు కొండలమీద నుండి రష్యను ఫిరంగులు కాల్చబడుచున్నవి. అందువల్ల దిగువనున్న జర్మను ఫిరంగి గూళ్లను రష్యనులు

(4-వ పేజి చూడుడు)

లిషయా ఆక్రమణ

చీనాసేన విజయం

టాంకియోపై బాంబులువేయుటకు అనుకూలమగు విమానాశ్రయం

చుంగ్‌కింగు, ఆగస్టు 29 —

చీనాసేనలు లిషయు పురము నాక్రమించినట్లు అధికారులు ప్రకటించిరి

ఇది టెకియాంగురాష్ట్రమున దక్షిణంగా సముద్రతీరానికి 40 మైళ్లదూరంలో నుంది. తూర్పుచీనాయందలి రెండవపెద్దవిమానాశ్రయము యీపురమునుండి టాంకియోనగరంపైకి విమానాలు సరాసరి ఎగిరివెళ్లి బాంబులు వేయవచ్చును. శుక్రవారం యిది చీనావారి వశమయినది.

కియాంగ్సో ఉత్తరభాగమున నాంచింగునకు 28 మైళ్లదూరమున చింషీనువనగరమువద్ద నుండిన జపానుసేనలు చీనావారిదాడికి వెరచి వెనక్కుపోతున్నాయి. ఒక చిన్న జపాను సైనికదళం చుట్టివేయబడినది.

సాంగ్లీ రాకుమారుని మరణం

మదరాసులో వైమానికోద్యోగి

సాంగ్లీ, ఆగస్టు 29:—

సాంగ్లీ రాజుగారి రెండవకుమారుడు రాజకుమారు ప్రతాపశింగు పట్వర్ధనుగారు ఇండియను విమానదళమునందు పెట్టు ఆఫీసరుగ మదరాసులో పనిచేయుచు యీనెల 22 వ తేదీన ఆకస్మాత్తుగ చనిపోయినందున యీసంస్థానమునందంతటను చాల విచారించుచున్నారు. ఇండియాలో అన్నిప్రాంతముల నుండి సానుభూతి సందేశములు వచ్చినవి. కొందరు రాజులు స్వయంగా కోటకువచ్చి సానుభూతి తెలిపిరి. (అ. ప్రె)

నేరు. 2 బుడ్డి కొనువారికి పోస్టేజ్ ఉచితము. 8 (2-108)

KAILASHPATI AUSHDHALAYA

కలకత్తా పత్రికలు

—(*)—

తిరిగి ప్రచురింపబడును

కలకత్తా పత్రికాధిపతుల తీర్మానము

కలకత్తా, ఆగస్టు 29.—

పత్రికలపై ప్రభుత్వమువారు విధించిన నియమములకు అసమ్మతి తెలుపుటకుగాను 15 కలకత్తా భారతపత్రికల ప్రచురణము ఆపబడియుండెను. ఈ పత్రికలను ఆగస్టు 31 తేదీ ఉదయము ప్రారంభించుటకు సదరు పత్రికాధిపతులు నిశ్చయించిరి

సదరు పత్రికల యజమానులును, సంపాదకులును కలసి ఈ నిర్ణయము గావించిరి ఈ పత్రికలలో ఆంగ్లపత్రికలు, దేశభాషా పత్రికలు గూడ కలవు. సభ బసుమతిపత్రికాకార్యాలయములో, హేమేంద్రప్రసాదుఘోషుగారి అధ్యక్షతక్రింద జరిగెను.

సభవారి తీర్మాన మిట్లున్నది.—

బెంగాల్ ప్రధానమంత్రి గావించిన వాగ్దానమును, విజ్ఞాపనమును సమీక్షించియు, ఢిల్లీలో అ. భా. పత్రికాసంపాదకుల స్థాయిసంఘతీర్మానము సమీక్షించియు, గత ఆగస్టు 21 తేదీనుండి పత్రికాప్రచురణము నాపియుండిన బెంగాలు జాతీయపత్రికలవారు, తమ పూర్వనిర్ణయమును పునర్విచారించుకొని, ఈ నెల 31 తేదీ ఉదయము మరల పత్రికలను ప్రారంభించుటకు నిశ్చయించుచున్నారు.

అరెస్టులకు అసమ్మతి

పత్రికాప్రచురణమును తిరిగి సాగించుటకై బెంగాలు ప్రధానమంత్రి జాతీయపత్రికలవారితో రాయబారములు జరుపుచున్న సమయమున ఆనంద బజారు పత్రిక, హిందూస్థాన్ స్టాండర్డు పత్రికా సంపాదకులగు శ్రీ సురేష్‌చంద్ర ముజందారుగారిని, 'భారత్', మున్నగు పత్రికా సంపాదకుడగు శ్రీ ప్రభాత గంగూలీగారిని అరస్టు చేసినందుకుగాను సభవారు అసమ్మతి తెలిపి, ఈమహాశయులను వెంటనే విడుదలచేయవలెనని కోరిరి.

మద్రాసుపత్రికల నిర్ణయము

మద్రాసు, ఆగస్టు 29 —

పత్రికాప్రచురణము నాపిన ఇండియన్ ఎక్స్‌ప్రెసు, ప్రీప్రెసు, ఆంధ్రప్రభ, దినమణి మున్నగు పత్రికాధిపతులు ఒక ప్రకటన చేయుచు పత్రికా ప్రచురణము తిరిగి జరుగవలసినచో ఆచరణయోగ్యమును, గౌరవప్రదమును, తమ కాంగ్రెసారములును అగు మరతులైననే జరుగవలసియున్నదనియు, పత్రికాప్రచురణ ఆపనట్టి సంపాదకు లీసమస్యపై నిర్ణయించుట కర్హులు గారనియు దెలుపుచున్నారు

పసిబిడ్డల మొదటి ఆహార ఘనపదార్థము

Allenburys Rusks



అలెన్‌బరీస్ రస్కులు 6 నెలల పసిపిల్లలు లేక పండ్లు వచ్చుచున్న పసిబిడ్డలు భుజింపతగినవి. రస్కులు నమలునప్పుడు కరకరలాడుటనే పసిపిల్లలు తినుటకు ఇష్టపడుదురు. లేతనిగుళ్లకు ప్రమాదము కలుగదు. అవి సులభముగ జీర్ణమగును. కండపుష్టికి, గట్టిదంతములు యేర్పడుటకు కావలసిన విటమిన్ డి దానిలో కలదు.

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటుచేయబడినది.)

క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా.

Made by ALLEN & HANBURYS LTD. (Incorporated in England), CLIVE BUILDINGS, CALCUTTA

R31 39



దీనిని పారద్రోల యీ విధంగాయిండుము

సిరోలిన్ 'రోచ్'

దగ్గులను పడిసమును నిర్మూలించును.

మిల్నె సముద్రయుద్ధం

జపాను సేనలకు ఆస్ట్రేలియనుల తీవ్రప్రతిఘటన

పసిఫిక్కునైరృతిప్రాంతం, ఆగస్టు 29.—

న్యూగినియాదీవివద్ద మిల్నె బియుక్తాగ్రగుడాసముద్రములో బుధవారంనాడు జపాను సేనలు దిగినవి. అందువల్ల మిత్రమండలివిమానాలు అచట విధివిరామములేకుండా ఎగురుచున్నవి. అచట దిగిన జపానుసేనలు అడవులలో దాగుకొనుచున్నారు. ఈ అడవులలో దాగి ఉన్న జపానుసేనలమీద మిత్రమండలి విమానాలు బాంబులను వర్షించుచున్నవి. చాపువాకు అడ్డముగా పెరోస్బీరేవుకుపోవు రోడ్డుమీద కోకొడా అనే ప్రదేశం కలదు ఈ నూర్గం అరణ్యప్రాంతము గుండా పోవుచున్నది.

తీవ్ర ప్రతిఘటన

కోకొడావద్ద ఆస్ట్రేలియను పౌరసేనలు చాలా ధైర్యముగా పోరాడుచున్నవి శత్రుసైనికులసంఖ్య అధికంగా ఉన్నప్పటికి పోరాడుచున్నవి. ఒకసేన రపర్యాయములు జపానుసేనను ముందుకు రానియ్యకుండా అడ్డగించెను. ఈ ఆస్ట్రేలియను పౌరదళానికి నాయకుడు 4 సార్లు గాయపడియుండెను. జపాను సైనికులలోనే చాలామంది గాయపడిరి. న్యూగినియాలో బూనావద్ద 4 జపానువిమానములను ఒక అమెరికను విమానం పడగొట్టెను. అవిగాక మరొక 2 జపానువిమానాలు చెడగొట్టబడెను. అచట దారుణ విమానయుద్ధం జరిగెను.

జపాను క్రూయిజర్లు, చిన్న డెస్ట్రాయర్లు మిల్నె సముద్రంలోనికి వచ్చినవి. మరికొన్ని కొత్త జపానుసేనలను అచట దింపుచున్నవి. న్యూగినియాపై జపానువారి దండయాత్ర యీవిధంగా సాగుచునేయున్నది

న్యూగినియాలో మిత్రమండలి సేనలు జపానుసేనను ఎదిరించి పోరాడుచునే యున్నవి మిత్రమండలివిమానములు జపాను సైనికస్థావరములపై క్రిందుగాఎగసు బాంబులనువేయుచున్నవి.

దార్విను పై జపానువిమానదాడి

దార్విను రేవుపై గత రాత్రి 3 జపానువిమానాలు దాడివెడలెను. నష్ట మేమియులేదు

బి. యస్. మూర్తిగారి అరెస్టు

—(:)—

బందరు విద్యార్థులపై కేసు

(మా విలేఖరులవద్దనుండి)

గుడివాడ, ఆగస్టు 29:—

నేటిదినం పార్లమెంటరి కార్యదర్శిగ పనిచేసిన శ్రీ బి యస్. మూర్తిగారు ఇచ్చటనుండి మద్రాసుకు ప్రయాణమై బెజవాడకుపోవు బస్సుకొరకు వేచియుండగ బస్సుస్టాండునద్ద గుడివాడ పోలీసు సబ్ ఇన్సుపెక్టరుగారు డి ఫెన్సు ఆఫ్ ఇండియా చట్టంక్రింద వీరిని అరెస్టుచేసిరి. మూర్తిగారు స్థానిక సబ్ జెయిలులో రిమాండునం దుంచబడిరి.

బందరు రైల్వేస్టేషనుపై దాడికేసు

బందరు, ఆగస్టు 27:—

13 వ తేదీన విద్యార్థులు బందరు రైలు స్టేషనుపై దాడిచేయలిన సందర్భమున స్థానిక పోలీసువారు ఐ. పి. సి 147, 332 శెక్షనుల క్రింద నిన్నటిదినము శ్రీయుతులు ఇనటూరి మల్లికార్జునరావు, ముంజులూరి ఆదినారాయణ, యం వి. శ్రీనివాసాచార్యులు, ఎం. లక్ష్మీనాథాచార్యులు, హరి కామేశ్వరరావు, డి. నరసింహరావు అను విద్యార్థులపైనను, శ్రీ మర్రి వేదాద్రిగారిపైనను కేసు దాఖలు చేసిరి.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతులు వేలూరు జెయిలుకు పంపబడుట

లోగడ డిఫెన్సు చట్టముక్రింద అరెస్టు చేయబడి బందరు సబుజైలునం దుంచబడిన శ్రీయుతులు గొట్టిపాటి బ్రహ్మయ్య, కొడాలి ఆంజనేయులు, వల్లభనేని రామబ్రహ్మం గార్లు నిన్నటిదినము వేలూరు సెంట్రల్ జైలుకు డిటెన్యూలుగా పంపబడిరి.

శ్రీ పోడూరి పేర్రాజుగారి అరెస్టు

పాలకొల్లు, ఆగస్టు 27:—

ప. గో. జిల్లా కాంగ్రెసుసంఘం తాలూకు ప్రస్తుత అధ్యక్షులయిన శ్రీ పోడూరి పేర్రాజుగారిని, యీ రోజున పోడూరు నుంచి పాలకొల్లు వచ్చుచుండగా దారిలో భారతదేశపు సంరక్షణ చట్టము, 129 శెక్షన్ ప్రకారం పాలకొల్లు స్టేషన్ పోలీసులు అరెస్టుచేసి పాలకొల్లు స్టేషన్‌లో వుంచిరి.

చీరాలలో తిరిగి 5 అరెస్టులు

చీరాల, ఆగస్టు 28:—

ఈ వూరి పోలీసువారు ఈ రోజున ఈ క్రిందివారిని డిఫెన్సు ఆఫ్ ఇండియారూల్సు రైల్వే ఆక్టుక్రింద అరెస్టుచేసిరి. 1. గుద్దంటి శేషయ్య, 2 వూటుకూరి సత్యనారాయణ 3. దాసరి శ్రీరాములు, 4 పల్లపోతు సత్యనారాయణ, 5, దేవిశెట్టి వెంకటసుబ్బారావుగార్లు.

దేగల సూర్యనారాయణగారి విడుదల

ఏలూరు, ఆగస్టు 28:—

పెనుగొండ వాస్తవ్యులయిన, వెనుక వ్యక్తిగానోల్లంఘన సమయమందు అరెస్టు చేయబడి 1½ సం॥కు కఠినశిక్ష విధింపబడిన శ్రీ దేగల సూర్యనారాయణగారు మొన్న బళ్లారి జెయిలునుండి విడుదలచేయబడి తిరిగి వచ్చిరి. వీరిని వీరి శిక్షాపరిమితికి 1½ నెలల ముందే విడుదలచేసిరి.

శ్రీ సుబ్బారాయుడుగారు నిరాహారదీక్ష మానుకొనుట

ఆగస్టు 27 —నిర్బంధములోనున్న భీమవరం పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అయ్యగారి సుబ్బారాయుడుగారు, గవర్నమెంటు హాస్పిటల్ డాక్టర్ శ్రీ యం. శ్రీధరమూర్తిగారి ప్రేరేపణమీద నిన్న మధ్యాహ్నం నారింజరసమునూ, ఈవేళ పాలునూ పుచ్చుకొని, వారు నిరాహారదీక్షనుండి విరమించినట్లు ఇప్పుడే తెలిసినది.

బొంబయిలో అరెస్టులు

అహమదాబాదు స్కూళ్లను మూసియుంచ నిర్ణయము

బొంబాయి, ఆగస్టు 30:—

ఈ ఉదయం కాంగ్రెసు పతాకారోహణముజరిపినందుకుగాను లాల్బాగులోనల్లురిని మస్జిదులో ఒకరిని అరెస్టుచేసిరి.

నిన్నరాత్రి మండ్వీలో మూడుయిండ్లు సోదాజేసి పోలీసువారు ముస్లరిని అరెస్టు చేసిరి. సోదాలో ఆక్షేపణీయ కరమని చెప్పే వాఙ్మయాన్ని పట్టుకొనిరి.

అహ్మదాబాదు స్కూళ్లు మూసే ఉంచెదరు

అహమదాబాదు, ఆగస్టు 29:—

అహమ్మదాబాదు మ్యూనిసిపాలిటి స్కూలుబోర్డు అవసరసమావేశము నేడు జరిగెను. కలెక్టరుగారు స్కూళ్లను తెరువవలసినదిగా వ్రాసిన ఉత్తరముపై ఆలోచించి స్కూళ్లన్నిటిని యింకా కొంతకాలం మూసిఉంచుటకే తీర్మానించిరి.

ఊరుదు స్కూళ్లను ప్రారంభంచేసే విషయంలో యిద్దరు మస్లింసభ్యుల సలహామీద కగినచర్య తీసుకొనుటకు ఉపాధ్యక్షునకు అధికారమొసంగిరి.

కాకినాడలో విద్యార్థులపై కేసులు

ఒక మైనరు విద్యార్థికి తప్ప మరొకనికి బెయిలు నిరాకరణ

కాకినాడ, ఆగస్టు 29:—

కాకినాడవద్ద రైల్వేలైను అడ్డుతేకలను ఎత్తివేయుటకు యత్నించి రను నేరమునకై దేశరక్షణ నిబంధనలు 35(4), 35(1B), 121 క్రింద ఛార్జిచేయబడిన పి. ఆర్. కాలేజి విద్యార్థుల కేసుల విచారణ యీదినం కాకినాడ సబుడివిజనలు మేజిస్ట్రేటు ఎదుట ప్రారంభమయ్యెను. శ్రీ జే. కామేశ్వరరావు, శ్రీ జే. వెంకటరమణ అను ముద్దాయిలకు సబ్‌డివిజనలు మేజిస్ట్రేటు బెయిలు నిరాకరించెను.

రాజమండ్రి జిల్లాజడ్జి జే. వెంకటరమణ అను విద్యార్థి మైనరగుటచే బెయిలు యిచ్చి మరొక ముద్దాయికి బెయిలును నిరాకరించెను.

కాకినాడ మునిసిపలుసభ వాయిదా

మహాత్మాగాంధిని యితర నాయకులను అరెస్టుచేసినందుకును, ప్రభుత్వ నిర్బంధ చర్యల పట్లను అసమ్మతిసూచకముగాను శ్రీ మహాదేవదేశాయిగారి మృతికి స్మారక సూచకముగాను నిన్నసాయంత్రం జరిగిన కాకినాడ పురపాలకసంఘసభ 7-9-42 తేదీకి వాయిదావేయబడెను.

అమలాపురం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టు

అమలాపురంతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొల్లకోట నరసింహమూర్తి, తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసుసభ్యుడు శ్రీ గొల్లకోట సోమరాజుగార్లు గ్రామాలలో ఆక్షేపణీయమగు ఉపన్యాసా లొసగినందుకు అమలాపురంలో నిన్న అరెస్టుచేయబడిరి.

నెల్లూరు జిల్లాబోర్డు తీర్మానం రద్దు

ఆగస్టు 29:—నెల్లూరు జిల్లాబోర్డువారు ఈ నెల తే 24 ది సమావేశమై మహాత్ముని అరెస్టుకు అసమ్మతిగా ఈ నెల 28 తేదీ జిల్లాబోర్డు వ్యవహారములన్నిటికి సెలవు యివ్వవలసినదిగా తీర్మానించిరి. ఆఫీసు, పాఠశాలలు మూయవలసినదిగా తీర్మానించియుండిరి.

నెల్లూరుజిల్లాకలెక్టరుగారు లోకల్ బోర్డు చట్టము 30 శెక్షను 3 క్లాసుక్రింద జిల్లాబోర్డు పైతీర్మానమును రద్దుచేసి ఆఫీసు, పాఠశాలలు తెరవవలసినదిగా ఉత్తరువులు చేసిరి.

పైఉత్తరువు మేరకు నిన్న 28 తేదీ జిల్లాబోర్డుఆఫీసు, హెల్తుఆఫీసు, పంచాయతీఆఫీసు మున్నగునవి పనిచేసినవి.

రాష్ట్ర పరిస్థితి

ప్రభుత్వ ప్రకటన

చెన్నపురి, ఆగస్టు 30:—

నేను ప్రభుత్వమువారి రిట్లు ప్రకటించుచున్నారు:—

నెల్లూరుజిల్లాలో కావలి బోర్డు హైస్కూలు విద్యార్థులు హెడ్‌మాస్టరు కదిని తగలపెట్టటానికి 28 వ తేదీ వుదయం ప్రయత్నంచేసారు. రాత్రి కాపలావాడు మంటలు చూచి వెంటనే ఆర్పివేసాడు. ఈ సందర్భంలో యిద్దరిని అరెస్టు చేసిరి.

ఉత్తరార్కాటు జిల్లాలో పనప్పాకం పి. డబ్లియు. డి. ఇన్‌స్పెక్షనుబంగళా 25వ తేది రాత్రి తగులపెట్టబడెను. నూరురూపాయలు నష్టంవచ్చినట్లు అంచనావేయబడెను. ఆచేరువ గ్రామాలపై సామూదాయకపు జరిమానా వసూలు చేయటానికి ఆలోచన జరుగుతున్నది.

కర్నూలుజిల్లాలో నంద్యాలడెప్టీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సుఆఫీసు 26 వ తేదీ రాత్రి తగులబెట్టబడెను.

ఇతరత్ర అంతటా శాంతంగాఉన్నది. మధురలో కర్ఫ్యూ ఉత్తరువు తగ్గించబడెను.

నంద్యాల

నంద్యాల, ఆగస్టు 27.—

యిచట మునిసిపల్ పార్కు నాశనంకొనియున్న నంద్యాలటౌంజి డిప్యూటీ యిన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు ఆఫీసుకు నిన్నటి రాత్రి ఎవరో నిప్పంటించప్రయత్నించినట్లు డెప్టీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సుగారు అధికారులకు తెలియజేసిరి.

తూర్పు వైపునవుండు కిటికి కాలిపడిపోయెను. ఆ కిటికి క్రింద లోనున్న ఒక టేబులు, ఒక కుర్చీయున్ను, వాటివైపునుండిన కొన్ని కాగితములున్ను కాలిపోయి యుండినట్లు వుదయమున కనుగొనబడెను. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు.

(స్వ. వి.)

ప్రభుత్వ కచేరీలు

1 వ తేదీనుండి పనిసమయం మార్పు

మదరాసు, ఆగస్టు 30:—

మదరాసు ప్రభుత్వంవారు నిన్న సాయంకాలం యిట్లు ప్రకటించిరి:—

ఇండియా ప్రభుత్వంవారు ఆగస్టు 31 అర్ధరాత్రినుండి వాచీలు దిద్ది స్టాండర్డు టైము ఒకగంట ముందుకు జరిపినందున, మదరాసు ప్రభుత్వంవారు సెప్టెంబరు 1 వ తేదీనుండి తమ కార్యాలయములు ఉదయం 11 గం. నుండి సాయంకాలం 5 గం. వరకు పని చేయాలని నిశ్చయించిరి.

మదరాసులో బ్యాంకులు 1 వ తేదీ నుండి 10-30 గం. నుండి 2-30 గం. వరకు పనిచేయ నిశ్చయించినవి.

రైలుబండ్ల రాకపోకలు

మదరాసు, ఆగస్టు 30:—

యం. యస్. యం. రైల్వే మీటరు గేజి సెక్షనులలో రాత్రిపూట బండ్లు నడువకుండునట్లు విధింపబడిన నిర్బంధాలు యిపుడు తొలగింపబడెను. అన్ని శాఖలలో రైలుబండ్లు పూర్వంవలె యథాప్రకారముగా నడుస్తున్నవి.

నిన్న సాయంత్రం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసు, నేటి ఉదయమున కలకత్తా మెయిలు ఒక గంటసేపు ఆలస్యముగా చెన్నపురికి వచ్చెను. బొంబాయి మెయిలు సకాలమునకే వచ్చెను.

మదరాసులో టెస్టు హెచ్చరిక

మదరాసు, ఆగస్టు 29:—

మదరాసు నగరంలో సెప్టెంబరు 1 వ తేదీన క్రొత్తటైము ప్రకారం ఉదయం 9 గంటలకు శంకలు సరిగా వున్నదిలేనిది చూచుటకు ఎ. ఆర్. పి. టెస్టు హెచ్చరిక జరుగును.

రాత్రి రైళ్లు నడచుట

ఎం. ఎస్. ఎం. రైల్వేలో మీటరు గేజు (గుంటకలు - బెజవాడ) లైనులో రాత్రిపూట రైళ్లు నడచుచున్నవి.

కెంటు ప్రభువు అంత్యక్రియలు

విండ్సరులో జరుపబడుట

లండను, ఆగస్టు 29:—

నేటిదినం విండ్సరులోని సెంటుజార్జి ఛాపెలులో కెంటుప్రభువు అంత్యక్రియలు నిరాడంబరమగువిధమున జరుపబడెను. జార్జి రాజు, నార్వేరాజు హాకను, గ్రీసురాజు జార్జి యుగోస్లేవియారాజు పీటరు, హాలండురాణి విల్హెల్మినియాగార్లు మరి అనేకమంది ప్రముఖులు హాజరైరి.

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

ఆగస్టు 31 వ తేదీ మొదలు సెప్టెంబరు 6 వ తేదీ వరకు వారఫలితాలు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారగనున్నగాన ప్రమాణములుగ నెంచరాదు.]

ధరలు

పట్టు, ఉన్ని, ప్రత్తి, (బ్రోచి)

పట్టు, ఉన్ని, క్రయ విక్రయములు నిలచియుండును. ప్రత్తి (బ్రోచి) వ్యాపారము నిరుత్సాహకరముగ యుండును. ధర హెచ్చులో యుండినప్పుడు అమ్ముటవలన కొంత లాభము కలుగును. జాగ్రత్త అవసరము.

బంగారు - వెండి

కొద్దివారలతో చలామణి నిలచియుండును.

వాటాలు

చలామణి క్రమిణా హెచ్చును. ధర మందమును గమనించికొని నిలువచేసిన వెనుక లాభకరము.

ధాన్యములు-ఆహారవస్తువులు

గోధుములు, కందులు, మిర్చి మొ॥ ఎట్ట ధాన్యములు కొంచెము హెచ్చును. బియ్యము నిలచియుండును. మిరియములు, మొదలగు మసాలాదినుసులు హెచ్చుధర కలిగియుండును. మధుర పదార్థములు ఉత్పత్తి తగ్గుటవలన యింకనూ కొంచెము ధర హెచ్చును.

వర్షము

దక్షిణ,మధ్య,తీరజిల్లాలయందు వారాంతమున ఖండవృష్టి కలుగును.

విశేషములు

వర్షాతిశయమువలన పంటలు చెడుటవల్లను, వర్షాభావమువలన చల్లకము లేకయు, యీతిబాధ, యుద్ధభయమువల్లను ప్రజలు శాంతిలేకయుందురు.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం.)

ఈ వారంలో 3 తేదీ దాకా ఆర్థిక ఒత్తిడికి, అనవసర వ్యయానికి, ముఖ్య కార్యక్రమంలో ఆటంకం, కాలవిలంబానికి వీలున్నా 4 నుండి ఉత్సాహంతో చెనుకబడిన వ్యవహారాలను వారాంతంలోపల ముగించుకో కలుగుతారు. ఆరోగ్యం బాగా ఉంటుంది. వ్యాపారంలో లాభం, ఉద్యోగంలో ప్రోత్సాహం కలిగే సూచనలున్నవి. ప్రయాణం లాభించదు. స్పెక్యులేషన్ నష్టకరం. నూతనయత్నం. 4, 5 లలో లాభకరం.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

లగ్నము, లగ్నాధిపతికి మధ్య గురువు ధనస్థానంలో ఉండడంవల్ల ఈ వారంలో 4 తేదీదాకా వృత్తి, వ్యాపారాల్లో, ముఖ్య పరిష్కారాల్లో జాగ్రత్త అవసరం. 3, 4, 5 తేదీలలో ఆర్థిక ఒత్తిడికి, అనవసర ఖర్చుకూ మనస్సు గజబిజిగా ఉండడానికి అవకాశం ఉన్నది. చరాస్తిపరిష్కారం మానుకోండి. ప్రయాణానికి 3 తర్వాత అనుకూలించదు నూతనయత్నం, ముఖ్యకార్యముల ముగింపు 1, 6 లాభకరం.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో మీలగ్న, చతుర్థములలో శుభగ్రహబలం హెచ్చి లగ్నాధిపతికి క్రూర సంబంధం వదలడంవల్ల కుటుంబ, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ప్రోత్సాహకరంగా యుంటవి. ప్రియ బంధుమిత్రులకు మీవల్ల సహాయం కలుగుతుంది. ప్రయాణం 4, 5 లలో లాభకరం. స్పెక్యులేషన్ లాభించదు. దైవచింత, పుణ్యకార్యచింతనము, చదువునందు శ్రద్ధ హెచ్చేసూచన లున్నవి. 4, 5 సంతోషవార్త.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారంలో ముఖ్యంగా 4, 5 తేదీలలో యత్నకార్యసానుకూలతకు క్రమ చెందవలసియుంటుంది. ఇరుగుపొరుగుతో అపవాదుకూ, కుటుంబంలో మనస్పర్థలకూ అవకాశం యున్నది.

ఆరోగ్యం ప్రోత్సాహకరంకాదు. వృత్తి వ్యాపారాలూ, ఆర్థికస్థితి, మేలుగా యుంటవి. ప్రయాణయత్నం 5, 6 లలో తప్ప లాభకరంకాదు.

4 మనోవ్యథ, 6 యత్నకార్యసిద్ధి సంతోషం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీగ్రహస్థితి చిత్రంగా యుంటుంది. అవునుకున్న యత్నాలకు కాలవిలంబం, ఆటంకం, కావనుకున్నవి తలవనితలంపుగ నెరవేరడం. నూతనమిత్రులు ఏర్పడుతారు. బుద్ధికుశలత హెచ్చుతుంది. పారస్వతయత్నం నెరవేరుతుంది. ప్రయాణయత్నం సాగదు. కుటుంబంలో పాత అభిప్రాయభేదాలు సర్దుబాటు అవుతవి.

4-5 శుభచింత. 6 జలుబుబాధ.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు.)

లగ్నాధిపతి లగ్నంలోచేరినా అతిచారంచేత దుర్బలుడు. తరుముబానికి పరుగెత్తువాడు లోకువకదా!

ఈ వారంలో లగ్నం లో శుభబలం కాన్పించినా యత్నకార్యసాధనకు కొంత కాలం ఆగవలసి యుంటుంది. భయం తగ్గుతుంది కాని తగినంత స్థైర్యం ఇంకారాలేదు మీకు. కుటుంబ పరిస్థితులు ఎదోవిధంగా సర్దుబాటు అవుతూయుంటవి. చరాస్తిపరిష్కారం లాభించదు. ప్రయాణం జరుగదు. ఆరోగ్యం తగ్గుతుంది.

తుల

(చిత్త 3, 4 పాదాలు; స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో 5 దాకాకూడా మీముఖ్య గ్రహస్థితి మేలుగా కాన్పించడం లేదు. 1, 2 వ తేదీల్లో అనారోగ్యం, విచారం, శ్రమ కలుగవచ్చు. ముఖ్య వృత్తివ్యాపారాల్లో ఆటంకాలను ఓర్చుకోవలసివుంటుంది. సహజ యోచనాశక్తి, కార్యనైపుణ్యం, మాటలయందు నేర్పు త్యాగసూచన లున్నవి. దైవం మీద భారం వైచి శాంతిగా గడపండి. వెనుక పరిస్థితులు మీకే అనుకూలం అవుతవి.

వృశ్చికం

(విశాఖ 4 పాదం అనూరాధ జ్యేష్ఠ)

లగ్న సప్తమము మొదలు, ద్వాదశరాశి పర్యంతం ఉదితగోళమునందుండు గ్రహబలము ఇతర గ్రహబలముకన్న ప్రోత్సాహకరముగ యుండును. చాలకాలముగ కాక నిలువయున్న ముఖ్యకార్యమును ముగించుటకును, నూతనయత్నముచేయుటకును ఈవారము బాగాయున్నది. స్థైర్యంతో ఆటంకములను లక్ష్యంచేయక ముందుకు పొండి.

2. వినోదం. 6 యత్నలాభం, శుభవార్త.

ధనుస్సు

[మూల,పూర్వాషాఢ ఉత్తరాషాఢ1పాదం]

లగ్నాధిపతిసప్తమంలో రాజ్య,భాగ్యాధిపతులు స్వస్థానంలో యుండడం మీభావి పురోభివృద్ధిని సూచిస్తున్నది. అనవసర దురూహలకూ, స్వల్ప ఆటంకాలకు లక్ష్యం చేయకండి. సమయంలో మీఅంతరాత్మ మీకు అనుకూలమార్గాన్ని చూపుతుంది. ముందుకుపొండి. ప్రయాణం 5, 6 లలో కాని సాగదు. స్పెక్యులేషన్ వద్దు. నూతనయత్నం 6 తేదీ మాత్రం వద్దు.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 పాదాలు, శ్రవణం ధనిష్ఠ 1 2 పాదాలు)

అష్టమంలో క్రూర గ్రహబలం ఆరోగ్యభంగకరం. భాగ్యాధిపతి భాగ్యంలో యుండికూడా అతిచారంచేత లాభించదు, గమనించండి.

ఈ వారంలో మీ ఆరోగ్యం ఆర్థికస్థితులు అంత ప్రోత్సాహకరంగాలేవు. వృత్తి వ్యాపారాలు ఉత్సాహంతో జరుపలేరు. ప్రయాణం 3 తర్వాతసాగదు. మిత్రులు అపార్థాలు కల్పిస్తారు. ఆహార విహారములందు మితి అవసరం. 6 శుభచింత.

కుంభం

(ధనిష్ఠ 3 4 పాదాలు, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు)

ఈవారంలో 5-6 తేదీలలో లగ్నసప్తమాధిపతుల పూర్ణకేంద్రస్థితి గమనించి యుండండి. అనుకూల సమయాన్ని వృథా చేయక ముందుకు పోవలసియుంటుంది. నాలాకాలంగా నిలచియున్న స్థిరాస్తిపరిష్కారం, సోదరులతో తగాదాలు అనుకూలం అవుతవి. భార్య ఆరోగ్యం బాగా యుంటుంది. బిడ్డలవల్ల సంతోషం, శుభవార్త.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారంలో మీవృత్తివ్యాపారాలు, కుటుంబవ్యవహారాలు, ఉత్సాహంతో జరుపకలుగుతారు. ఇరుగుపొరుగుకు మీవల్ల మేలు కలుగుతుంది. భార్యఆరోగ్యం వృద్ధి అవుతుంది. సహజపరిశోధన నైపుణ్యం హెచ్చుతుంది. మాటచాతుర్యం నూతన మిత్రులను చేకూరుస్తుంది. ప్రయాణం లాభించదు.

4, 5 శ్రమ, లాభం, 6 విచారం, ఖర్చు.



ఒకప్పు చక్కని కాఫీతోగాని టీతోగాని నిరామములేని రోజును ప్రారంభించడములో యెంతో వ్యత్యాసం వుంది.—నిద్రమత్తును సోమరితనాన్ని తరిమివేసి మీశక్తికి కొంత ఉపాధిస్తుంది. కానీ తప్పుడు తప్పకుండా నర్సూస్‌నే కొనండి—అది యేప్పుడూ మంచిది.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయండు.

సరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
హెడ్డాఫీస్, సేలం.

MNK. 10. TG.

మా రబ్బరుసరకులు

రబ్బరుగుడ్డ
వేడినీళ్లసంచి
మంచుగడ్డసంచి
గాలిపరుపులు
గాలితలగడలు
గాలిగుమ్మటములు
గాలికుషన్లు
గం బూట్లు
వగైరాలు

బహుకాలము మనువవి, నమ్మకమైనవి, వీనిని ధరలు చాల సరసము.

డక్ బాక్ వాటర్ ప్రూఫు

కోరువారికి క్యాటలాగు ఉచితము.

BENGAL WATERPROOF WORKS
(1940) LTD.

ఫ్యాక్టరీ అండ్ హెడ్డాఫీసు:—పనిహాటి, 24-పరగణాలు. (బెంగాల్)
కలకత్తా ప్రదర్శనశాలలు:—12, చౌరంగీ అండ్ 86, కాలేజిస్ట్రీట్, కలకత్తా.
బొంబాయి బ్రాంచి:—377, హారన్ రోడ్డు, ఫోర్టు, బొంబాయి.
నాగపూరు సేల్సుడిపార్టుమెంటు:—ఆభ్యంకర్ రోడ్డు, సిటాబుల్డి.

కార్సు ఆఫ్ కార్లిసిల్
సాగుచునే యున్నవి

యుద్ధసైనికులందరకు, సాధ్యమైనంతవరకు మా సివిలియను ఖాతాదార్లకు ఖ్యాతిగాంచిన మా బిస్కట్లను యింకను తయారుచేయుచుంటిమి.

కాని సైనికులకు అధిక్య మివ్వవలసి యున్నది.



అనగా కొంతమంది సివిలియనులకు ప్రత్యేకముగా విదేశములలో నున్నవారికి తక్కువగను. కాని రవాణాలు త్వరలో తిరిగి ప్రారంభింపబడును.

మేము సాగించుచున్నాము సాగించుచునే యుందుము.

CARR'S TABLE WATER BISCUITS

కరకరలాడుచుండును, తేలికైనవి, బలమునిచ్చునవి, రుచిగలవి.

MADE ONLY BY
Carr's of Carlisle
ENGLAND
© C553

రూ. 70,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనగ మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడసినది. ఎన్నటికి మాయకుండనుండు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను దోక్కగ్రీవముగ పొగడ్తల బడసినది.

మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒకజత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతి ఉంగరములు గల ఒక శాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—బొమ్మల క్యాటలాగు ఉచితముగా పంపబడును. 8 (2-94)

NEW GOLD SUPPLY COMPANY,
"Halka No. 47" LAHORE. (A.Pt.M.)



శరీరమునకు సంబంధించిన విధులను ప్రతిరోజు సక్రమముగా నిర్వర్తించినయెడల ఆరోగ్యము బాగుగా నుండునని ప్రజలు తలంతురు. కాని ఆరోజులు గడచిపోయినవి. మానవుడు భుజించు ఆహారములో సుండు పత్తువ, తాను పగలెల్ల పడ్డ శ్రమ, ఆగుద్దాల వలన కల్గిన బడలికను పోగొట్టగలంత బలవర్ధకమైనది గాదు.

కృశించిపోకుండుటకు, వైవాహికజీవితములోని ఆనందమును పూర్తిగా అనుభవించుటకు "నిక్సోల్"ను వాడుడు.

"నిక్సోల్" స్త్రీలకొరకుగూడ తయారు చేయబడి అదేశరలకు, అజేమోస్తరు ప్యాకింగులలో అమ్మబడుచున్నది. దీనిని గర్భధారణకాలమందును, ప్రసవానంతరముగూడ వాడవచ్చును.

పెద్దసైజు రు. 8, చిన్నసైజు రు. 3-4. పోస్టేజి అదనము.

త్వరితముగా అద్భుతఫలముల నిచ్చుటకు 'ప్రత్యేక నిక్సోల్' బహు ప్రశస్తమయినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

NASH & ELLIS,
Prospect Chamber ANNEXE,
FORT, BOMBAY.

భోజనానంతరం కర్యం

అజీర్తి, పైత్యము, పులిత్రేపులు, వాతము-ఇవన్నీ కడుపులో ద్రావకము ఎక్కువగా నుండి అన్నమును అరుగకుండ చేయుటవల్ల సంభవించును.

ఇకమీద ద్రావకాధిక్యతవల్ల కల్గు బాధలను పొందనవసరము లేదు. అట్టి బాధ అంకురించు చిహ్నములు కనుపింపగనే రెండుచంచాల ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియానో (Phillips' Milk of Magnesia) రెండు ఫిలిప్సు బిళ్లలనో తీసుకొనినట్లయిన అధికముగనున్న ద్రావకమును ప్రతిహతించును. ఫిలిప్సు వల్ల మీ కడుపు తిరిగిమామూలు స్థితికివచ్చి. ఏ విధమైన బాధ, నొప్పిలేకుండా అన్నము జీర్ణమగును.

ఫిలిప్సు మలబద్ధకమునకు కూడ పనిచేయును. నింపాదిగా మురికిపదార్థము నంతను శరీరములోనుండి తొలగించును. కనుక కడుపుద్రావకాధిక్యము లేకుండచేయుట మలకోశమును శుభ్రపరచుట అను రెండుపనులు చేయును

ఫిలిప్సు మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (Phillips' Milk of Magnesia) అందరు కెమిస్టులు, వ్యాపారస్థుల వద్దను దొరకును. ఇంట వాడుటకు ద్రావకముగను జేబులో వుంచుకొనుటకు బిళ్లలుగను దొరకును.

Phillips M. 34 V.

ఈ అమోఘమయిన

టానిక్ ఆహారములో అధికంగా పుష్టినిచ్చు శక్తిగలదు

సన్నగిల్లి, కృశించి, అలసినవారి కందరకు ముఖ్యమయిన ఖనిజలవణములు, విటమిన్లు చేకూర్చుటకు ప్రపంచంలో కెల్ల అమూల్యమైనది

ఈ ప్రకృతిసిద్ధమైన ఆహారపు టానిక్ అనుదినము అమూల్యమైన ఖనిజములతోను, విటమిన్లతోను మీ దేహమును బలపర్చును.

మీశరీరమునకు ప్రతిదినము జీవమునిచ్చు యీ ఖనిజలవణములు బలయున్నని యిచ్చుచుండవలెను ... విటమిన్-బి యుండవలెను. ఆరోగ్యమునకు ఆవశ్యకమగు-అమూల్యపదార్థములను వైకెల్పు యిచ్చును. వైకెల్పులో నున్న ఖనిజ ఆహారపునిలువ అమోఘమైనది. ఉదాహరణమునకు, ఒక్కవారము దినములలో, 49 గుడ్లలో నుండునంత కాల్షియంను 16 పౌనుల వారిజలలో నుండునంత లోహమును - 28 పౌనుల వెన్నలో నుండునంత భాస్వరము ... 7 పింటుల పాలలో నుండునంత "బి"విటమిన్ యిచ్చును. వైకెల్పులో ముఖ్యమైన 12 ఖనిజలవణములలో, తొమ్మిది యిందులో కలవని గ్రహించినచో శరీర పోషణ అవసరమును గమనింతురు.

ఈ ఖనిజము లన్నియు మీ శరీరములో చేరి మీకు పుష్టినిచ్చును. మీరు బలిష్ఠులగుదురు. నరములు నిశ్చలముగా నుండును. అలసట బలముగా మారును. బలహీనత బలముగా మారును. తిరిగి కొత్త ఆరోగ్యమునకు మీరు మార్గమును కనుగొందురు.

ఉచితము! "కొత్త ఆరోగ్యమును, సత్తువను, బలమును యెట్లు పొందగలరు" అను పుస్తకము కోరినవారికి ఉచితము. ములర్ అండ్ ఫిప్సన్ (ఇండియా) లిమిటెడ్; డిపార్టుమెంటు: 5394, L.8; 15, నుంకురామచెట్టివీధి, మద్రాసు.

(Vikelp)

ఆంధ్రదేశ వార్తలు

అమలాపురం

ఆగస్టు 25—శ్రీ గంధం నూరన్న తన పెద్దకుమారుడైన లేటు కనకం జ్ఞాపకార్థము యీ సంవత్సరం 3000 మంది బీదప్రజలకు పోస్టాఫీసువద్ద నిన్న అన్నదానము చేసిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు

ఆగస్టు 25—వి. యల్. టి. డి. కంపెనీ యొక్క పొన్నూరు బ్రాంచి యిచ్చటనుంచి ఎత్తివేయబడెను. యీ కంపెనీ షెడ్‌లు 13 వ తేదీన తగులబెట్టబడెను. అందువల్ల యీ కంపెనీ బ్రాంచి ఎత్తివేసినట్లు తెలిసినది. (స్వ. వి.)

పొద్దుటూరు

ఆగస్టు 25:-హరిహరనుండి వచ్చియున్న శ్రీ శ్రీ నారాయణమహారాజుగారు శ్రీరామ సప్తాహము ఒకవారము దినములక్రిందట ప్రారంభించి నిన్నటిదినము శ్రీరామపట్టాభిషేక మహోత్సవముతో ముగించిరి. (స్వ. వి.)

అమలాపురం

ఆగస్టు 24:—అమలాపురం తాలూకా కచేరీ ఆవరణలో తాలూకా రైతుల మీటింగు శ్రీ డిప్యూటీ కలెక్టరుగారి ఆధిపత్యమున జరిగెను. అందు డిపోలవల్ల సరకులు సప్లయిచేయుటకు 24 సభ్యులుగల కమిటీని ఏర్పాటు చేసిరి. (ఒ. వి.)

పొన్నూరు

ఆగస్టు 26:—ప్రస్తుతము పొన్నూరులో చౌక కొట్టునెలకొల్పబడినది. దానికి ప్రస్తుతము యిచ్చుటకి శ్రీమంతులు శ్రీ ఆలపాటి రామస్వామి, సుబ్బారాయుడు, యీశ్వరమ్మ గార్లమువ్వురి సహాయమువల్ల నడచుచున్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

చీమకుర్తి

ఆగస్టు 24:—ఒంగోలు తాలూకా కాంగ్రెసుసంఘ అధ్యక్షుడుగా నుండిన సుంకర వెంకటసుబ్బారెడ్డిగారు తన శరీరారోగ్యస్థితి బాగుగలేనందున తిరిగి పనిచెయ్యజాలని కారణమున తనపదవికి రాజీనామా నిచ్చినట్లు తెలుపుచున్నారు. (ఒ. వి)

వేనుకొండ

ఆగస్టు 25:—యీనెల 1 వ తేదీనుండి యీతాలూకాలో ఎచ్చటకాని కలరాకేసులు లేవు. కలరా తగిలినవారు నయముగా నున్నారు.

మొన్నటి వర్షమునకు యీతాలూకా బుక్కపట్టణం చెఱువుకు సుమారు 1½ నెలలు నీరువచ్చినదని తెలియుచున్నది. (స్వ. వి.)

రాజమండ్రి

ఆగస్టు 23:— 21 వ తేదీ రాత్రి 2-45 గంటలకు నాగపరపు బుచ్చి అబ్బాయిగారి పేర నిర్మింపబడిన సత్రముయొక్క గృహప్రవేశము జరుపబడినది.

22 వ తేదీరాత్రి 8 గంటలకు మహామహోపాధ్యాయ కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారిచే కీర్తిశేషులైన బుచ్చి అబ్బాయిగారి ఛాయాపటపు ఆవిష్కరణోత్సవము జరుపబడెను. (స్వ. వి.)

చాగలమర్రి

ఆగస్టు 22:—ఈగ్రామ "శ్రీ శారదా ప్రసన్న ప్రాథమిక విద్యాప్రచార సమితి" వారు స్వయంపోషక విద్యావ్యాప్తికై యిచట నుండు స్థానిక ప్రాథమికోన్నతపాఠశాలకు సంబంధముగా, పైసంఘముపేర అనాథశరణాలయము స్థాపించుటకు, శ్రీ కర్నూలుజిల్లా విద్యాశాఖాధికారి, జనాబ్ యస్. మహమ్మద్ అన్వర్ సాహెబ్ బహదూర్ యం. ఏ. యల్. టి. గారి ఆధిపత్యమున జరిగిన సభలో తీర్మానించిరి శరణాలయమునకు శాశ్వత కట్టడములు నిర్మించుటకు, కొందరు అనుమతించిరి; కొందరు భూదానముల నొసంగిరి. 30 మంది బీదవిద్యార్థులతో శరణాలయము ప్రారంభమగును. (స్వ. వి.)

గోవాడ

ఆగస్టు 21:- గోవాడ గ్రామవాసులు, వదాన్యులగు శ్రీ పావులూరి వెంకయ్య తండ్రి(అచ్చయ) చౌదరిగారు శ్రీరాజరాజనరేంద్ర గ్రంథాలయమునకు సుమారురెండు వేలరూపాయల విలువగల తమ భవనమును గ్రంథాలయమున కిచ్చి, స్వంతభవనము లేనిలోటును తీర్చినందులకు శ్రీవారినభి నందించుచు, 21 వ తేదీ సాయంకాలము జరిగిన గంథాలయసభాసమావేశములో తీర్మానింపబడెను.

ఆనాడే సాయంకాలము సుమారు 5గంటలకు, శ్రీ వారి ఆజమాన్యమున పౌరజన మహాసభ జరిపి గ్రంథాలయమును నూతనభవనమున ప్రారంభించిరి. (ఒ. వి.)

స్వల్పకాల పరిపంట - వసుమతి ధాన్యము

కాకినాడ, ఆగస్టు 28: —

తూర్పు గోదావరి జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

వసుమతి ధాన్యమును గురించి యీ నడుమ ఆంధ్రపత్రికలో నే నొక యుత్తరమును ప్రకటించియుంటిని కదా! కోయంబుత్తూరు వ్యవసాయకళాశాలకు చేరిన ప్యాడిస్పెషలిస్టు (ధాన్యపరిశీలన నిపుణుడు) పేర వ్రాసితిని. వారి జవాబు నేడు నాకు చేరెను. ఆయనవద్ద నిప్పుడు సుమారు 75 పౌనుల విత్తనములు మాత్ర మున్నవట. గోదావరి డెల్టాలలో నా ధాన్యము జూన్, సెప్టెంబరు నెలల మధ్య అనుకూలముగ నెరుగునని ఆయన చెప్పుచున్నారు. పై సంవత్సరమున వసుమతి ధాన్యపుపంటను పరిశోధించదలచినవారు మార్చి నెలాఖరులోగా మా జిల్లా సంఘమువారికి తమకు కావలసిన మొత్తమును తెలిపినచే ఆ విత్తనముల సప్లయిని గురించి ఏర్పాటుచేయుదుము. ఆ ధాన్యము ధర వారు తెలుపలేదు. అది వారిపేర వ్రాసి కనుగొందుము.

వైద్యవిద్యత్ పరిషదుపన్యాసములు

బెజవాడ, ఆగస్టు 26:—

బెజవాడ రామమోహన హాలులో నేడు దయం 8 గంటలనుంచి వైద్యవిద్యత్ పరిషత్తు ప్రారంభమయ్యెను. గురుశిష్యులు వారి వారి ప్రమాణములను అగ్నిసాక్షిగా వైద్యనిధి. వైద్యవల్లభ శ్రీ రామప్రసాదశాస్త్రిగారు అధ్యక్షతవహించిరి. ఈ ఉపన్యాసముల చర్చలు ఈ సాయంత్రంనుంచి 10 రోజులు జరుగును. నేటిసభకు వచ్చినవారిలో పండిత టి. పి. రామానుజస్వామిగారు (రామతీర్థం) వైద్యరాజ దంటు సుబ్బావధానిగారు, డా॥ ఆచంట లక్ష్మీపతిగారు గలరు. (ఒ. వి.)

గుంటూరు

ఆగస్టు 25:—

రెండు రోజులనుండి గుంటూరులో విశేషముగా వానలువచ్చినవి. ఈ వానలవల్ల పైర్లు చాల బాగుగాపెరిగి రైతులకు చాల లాభదాయకముగా నుండును. చెఱువులకు, బావులకు, నీళ్లు వచ్చుచున్నవి.

ఈ వానవల్ల కలరా అంటువ్యాధి నశించవచ్చును. (స్వ. వి.)

నరసారావుపేట

ఆగస్టు 26:—యీ గ్రామంలోనుండియు కల్గిన అనావృష్టివల్ల యేర్పడిన క్షామ పరిస్థితులను బట్టి యిచ్చటి వైశ్య సంఘంవారు యిప్పటికి 1½ మాసములనుండి బీదలకు జొన్నఅన్నము ఉచితముగా పెట్టించుచున్నారు. చౌకధరలకు జొన్నలు నూకలు అమ్ముటకు ఒకడిపోను యేర్పాటు చేసినారు.

స్థానిక ఆఫీసర్లక్లబ్బుకు సహాయార్థముగా బందరు నాటకసమాజము వారిచే గత శనివారం రాత్రి "వింధ్యారాణి" అను నాటకప్రదర్శనము జరిగెను. శ్రీయుత డి. వి. సుబ్బారావుగారు ముఖ్యపాత్రను ధరించిరి. రు 2500/- లు వసూలు అయినట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

రాజోలు

ఆగస్టు27:—

ప్రస్తుతపరిస్థితులలో ముఖ్య ఆహారపదార్థములు ధరలు హెచ్చి బీదప్రజలు తినుటకు తిండిలేక బాధపడు అవసరమును గుర్తించి రాజోలు ప్రజలు ఈ దినమున సమావేశమై బీదలకొరకు ధాన్యం బియ్యము చౌకగా అమ్ముటకై ఒకడిపోను స్థాపించుటకున్నూ, అందుకు కావలసిన నష్టమును భర్తీచేయుటకు విరాళములు వసూలుచేయుటకున్నూ, యిరువదిమందిగల కమిటీ నొకదానిని స్థాపించిరి. శ్రీ గంటి నారాయణమూర్తిగారు అధ్యక్షులు, పురప్రముఖులు న్యాయవాదులు, వర్తకులు యిందు సభ్యులుగా నెన్నుకోబడిరి. (స్వ. వి)

ధర్మవరము

ఆగస్టు 26:— 10 దినములనుండి యీయూర కలరా యున్నదా లేదాయను స్థితి యందుండినది. కాని, 8 దినములక్రిందట నొకపురుషుడు, నిన్నయుదయ మొక స్త్రీయు దీనితో మరణించిరి. వీరికుపురకు కలరా సోకిన కొన్నిగంటలలోనే మరణములు తటస్థించుట కొంచెముగా వ్యాపించియున్నను కలరా తీవ్రత తగ్గలేదని స్పష్టమగుచున్నది.

స్థానికసలహాసంఘమువారు మంచినీళ్లయ్యను 1-0-0 కి 5¼ శేర్లును, సామాన్యమైనవి 6¼ శేర్లును అమ్మునట్లు విధించిరని తెలిసినది. (స్వ. వి.)

దేవదాసుగాంధి విడుదల

నేరము ఋజువు కాలేదని జడ్జితీర్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—

హిందూస్థాన్ టైమ్సు పత్రికాసంపాదకులగు శ్రీ దేవదాసుగాంధిగారిని, ముద్రాపకుడు, ప్రచురణకర్తయగు శ్రీదేవీప్రసాద్ శర్మగారిని, హిందీ హిందూస్థాన్ పత్రికాసంపాదకులగు ముకత్ బెహారీలాల్‌గారిని అడిషనల్ జిల్లామేజిస్ట్రేటగు ఇశార్‌గారు నేడు విడుదల చేసిరి. నేరము ఋజువు కాలేదని కోర్టువారు చెప్పిరి. రేపో, ఎల్లుండో కోర్టువారు వ్రాతపూర్వకమగు తీర్పు చెప్పెదరు

అ. భా. కాం. కమిటీవారు నిర్ణయించిన ఉద్యమవిషయములేక దానినడంచుటకు ప్రభుత్వమువారు గైకొను చర్యలవిషయము మూడు కాలములవార్తలకంటె యెక్కువ ప్రచురింపరాదనియు, నిర్ణీతశీర్షికలకంటె పెద్దశీర్షికలు పెట్టరాదనియు, కాంగ్రెస్ కార్యక్రమము విషయమై చిత్రపటములు ప్రచురింపరాదనియు ఛీఫ్‌కమిషనరు గావించిన ఉత్తరువుల నుల్లంఘించినందులకై శ్రీ దేవదాసుగాంధి గారును, తక్కిన ఇద్దరును అరెస్టు చేయబడిరని పాఠకులకు జ్ఞాపకముండును.

కాంగ్రెసువారు నిర్ణయించిన ఉద్యమమునకును, ప్రస్తుతము జరుగుచున్న అల్లరులకును సంబంధము కలదని ఋజువు చేయుటకు తగిన విషయజాలమును ప్రాసిక్యూషను వారు తన యెదుట నుంచలేదని నిన్న హియరింగులో మేజస్ట్రేటు చెప్పియుండెను. నేడు హియరింగులోగూడ ఆయన ఈవిధముగానే చెప్పెను. (అ. ప్రె.)

ముస్లిములీగు తీర్మానము

(:)

శ్రీ సి. ఆర్. అసంతృప్తి

లీగునాయకులను చూడడు

మద్రాసు, ఆగస్టు 29:—

ముస్లిములీగు నాయకులను కలిసికొని మాట్లాడ శ్రీ సి. రాజగోపాలాచారిగారు దేశించుచున్నారను వదంతులు వ్యాపించియుండెను. ఈవదంతులవిషయమై యునైటెడుప్రెసువారు విచారింపగా నవి నిజము కావేమోయని తెలిసినది. బొంబాయితీర్మానముయొక్క వైఖరి, బొంబాయితీర్మానము నందలి విషయములు రాజగోపాలాచారిగారికి తీవ్రమగు అసంతృప్తి కలిగించినట్లు కనబడుచున్నది. ఈవిషయసమయమున లీగువారు ధైర్యమగునిర్ణయము గావింపనందుకు గూడ ఆచారిగారు అసంతృప్తి జెందినట్లు కనబడుచున్నది.

రాజప్రతినిధికి, మిత్రమండలివారికి సంపిరి

బొంబాయి, ఆగస్టు 29:—

ముస్లిమ్‌లీగు వర్కింగ్ కమిటీవారు యిటీవల గావించిన నిర్ణయమును జిన్నాగారు రాజప్రతినిధికిని, మిత్రమండలి దేశముల అధిపతులకును తెలియజేసిరని తెలియుచున్నది. (అ. ప్రె.)

హిందూమహాసభ కార్యవర్గ సమావేశము

రాజకీయస్థితి గూర్చి చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—

హిందూ మహాసభ కార్యవర్గము నేటి సాయంకాలము శ్రీ వి. డి. సవర్కారుగారి అధ్యక్షతక్రింద సమావేశ మయ్యెను. 22 సభ్యులు హాజరైరి. మొదట సభవారు మామూలు కార్యక్రమము నిర్వర్తించి తరువాత రాజకీయస్థితిగతులవిషయమై చర్చించిరి. రేపు మధ్యాహ్నము 12 గంటలకు సభ తిరిగి సమావేశమునపుడు యిందు విషయమై ఒకతీర్మానము సభవారియెదుట నుంచబడును. (అ. ప్రె.)

అదనపువన్నును రద్దుచేయవలెను

నెల్లూరుమునిసిపలుసంఘ తీర్మానం

నెల్లూరు, ఆగస్టు 27:—

నిన్న జరిగిన నెల్లూరు మునిసిపల్ కౌన్సిలు సభలో ఈక్రిందితీర్మానములు అంగీకరించబడెను:—

మతకలహములు పూరిలో జరుగకుండా స్పెషలు పోలీసును నియమించుచు విధించిన ప్యూనిటివుపన్నును తీసివేసి సదరు పోలీసును తీసివేయుటకు గవర్నమెంటువారిని కోరదమైనది. సదరు పన్ను వేయుట న్యాయము కాదనియు, నగరవాసులు పన్ను భరింపజాలరని సంఘమువారు అభిప్రాయపడుచున్నారు. (స్వ. వి.)

మదరాసు రేడియో

సోమవారం, ఆగస్టు 31

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు:— తెలుగులో వార్తలు ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. రాత్రి 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లము వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా 1-30 గం. సాయం. 6-0 గం. రాత్రి 9-20 గం. బదులుదాడి సాయం. 6-10 గం. వాణిజ్య వార్తలు సాయం 6-15 గం. స్థానికవార్తలు ప్రకటనలు రాత్రి 9-15 గం. బి. బి. సి. వార్తలు కార్యక్రమం రాత్రి 9-30 గం. నుండి 10-0 గం.

ప్రసంగాలు:—హైస్కూళ్లకై ప్రసారం మధ్యా. 2-10 గం. కృషీవలునికి గూర్చి తెలుగు ప్రసంగం. రాత్రి 7-15 గం. మన యుద్ధసాహాయ్య యత్నంగూర్చి ప్రసంగం రాత్రి 9-0 గం. గ్రామీయులకై ప్రసంగం. (తెలుగు) సాయం. 6-35 గం.

సంగీతం:— యస్. భువనేశ్వరి (గాత్రం) ఉద. 8-10 గం. మధ్యా. 1-0 గం. బి. శ్రీనివాస అయ్యంగారు (గాత్రం) మధ్యా. 1-35 గం. సాయం. 6-45 గం. యస్. పినాకపాణి (గాత్రం) సాయం. 5-0 గం. రాత్రి 9-30 గం. జంత్రసమ్మేళనం రాత్రి 7-30 గం. తిరుచినాపల్లిలో వలె కుంభకోణం రాజమాణిక్యంపిళ్ల (ఫిడేలు) పి. సుబ్రహ్మణ్యపిళ్ల (మృదంగం) రాత్రి 7-45 గం. నుండి 9-0 గం.

రికార్డులు:— ఉద 7-0 గం; 7-50 గం 8-40 గం.; మధ్యా. 3-30 గం; సాయం 4-30 గం; 5-45 గం; 6-20 గం;

విదేశధరలు

లండను మారకము

లండను, ఆగస్టు 29:—

	తంతెనొద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు		4.02-1/2	4.02-1/2
,,		4.03½	4.03½
,, మాడ్రిడ్		40.5	40.5
,, మాంట్రియల్		4.43/4.47	4.43/4.47
,, బరక్		17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)		1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)		1/6-1/32	1/6-1/32

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 29:—

	శుక్రవారము క్లోజింగు	శనివారము క్లోజింగు
అక్టోబరు	18.42/18.43	18.48/18.49
డిసెంబరు	18.58/18.59	18.64/18.66
జనవరి	18.68/18.68	18.70/18.70
మార్చి	18.75/18.75	18.79/18.80
మే	18.85/18.89	18.88/18.88
జూలై	19.00/19.00	18.95/18.95
మధ్యరకము హోదరు	19.73	19.78
October (Highest)	18.57 at 10.02	
,, (Lowest)	18.35 at 10.43	

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఆగస్టు 29:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండనుమీద	4.03¾	4.03¾



మీకొరకు వెస్టెండ్ వాచీలు తయారుచేయబడుట!

మెయిన్‌స్ప్రింగు:-గడియారమునకు పనిచేయు శక్తి మెయిన్ స్ప్రింగు మీదనున్నది. అది పలుచని, పొడుగాటి ఉక్కుతేపు. దానికి పెంపరుపెట్టి బిగింపుగా చుట్టబడును. అది పదులైనకొలదీ దానియొక్క శక్తి, చక్రములు పరుగెత్తుట ద్వారా ఎస్కేప్ చక్రమునకు ప్రసరించును. మా ఉచిత క్యాటలాగులో "వెస్టెండు" గడియారం కోరుకొనుడు.

వెస్టెండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

దంపతుల అన్యోన్య ప్రేమ

సువాసనగల నెంటు (Magic Scent)

ఇంతవరకు విని కని యెరుగని నూతన పరిశోధన. ఇది ఒకవిధమైన సెంటు. దీనిని వాసన చూచినచో మీ ప్రియురాలు మీపై అత్యంతానురాగము గలదై యుండును. మీ ప్రియురాలు గాని ప్రియుడు గాని మిమ్ము బాగా ప్రేమింపవలె ననుకొన్నచో దీనిని వాడిన చాలును. ఎల్లప్పుడు మీకు విధేయులై యుండుదురు. దీనికి కారణము ప్రేమవ్యామోహమును రేకెత్తించును. బుడ్డి ఖరీదు రు. 1-15 పోస్టేజి 8 అ. వేరు. 2 బుడ్డు కొనువారికి పోస్టేజి ఉచితము. 8 (2-108)

KAILASHPATI AUSHDHALAYA
P. B. 232, Lahore. (A.Pt.M.)

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. వేలకొలది డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కెమిస్టు లందరివద్ద దొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నా మీద అతనికి కరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితిని పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతి చెప్పిరి. నేను, అట్లే మూలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారుచేసి, ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యిండియ స్కూలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పిన విధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు జీర్ణము చేసుకొనశక్తి గలిగెను కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందితిని. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే యిది ఒక దివ్యఔషధమని ఋజువయ్యెను.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-

వీటియందు హానికలుగజేయు మందులు చేర్పలేదు. ముసలివారు ఉపయోగింపతగినది. విదేశ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలయును.

గ్యారంటీ:—ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.

ముఖ్య గమనింపు:-నరముల బలహీనత, నపుంసకత్వము, మొదలగు వ్యాధులకే ఉపయోగింపదగినది. మోహవ్యాధులకు ఉపయోగింపవచ్చును. మంచి రక్తమును అభివృద్ధిపరచును.

డాక్టర్ శ్యామారావు, మద్రాసు:—నరములబలహీనతచే బాధపడుచున్న ఒకరోగికి మీ ధాతుపుష్టిమాత్రలను వాడి, అని మిక్కిలి గుణవంతమైనవిగా తెలుసుకొంటిని. ఆరోగికి మిక్కిలి తృప్తికరముగా వచ్చినదైనది.

మేనేజరు, మెమొగజైను, మద్రాసు:—నేను బాటాలలోని డర్-యుల్-షఫా గోలియన్ కార్యక్షమతను చూచి సంతసించితిని. వేలకొలదిగా యోగ్యతాపత్రములను చూచితిని.

డాక్టర్ ఎస్. కే. యి. మాం, ముస్సెసాబాద్:—ఈ ఔషధము పోయిన ధాతుపుష్టిని తిరిగి చేకూర్చును.

ది. దబ్లియు. నారిస్ గారు, పూనా:—ఈ ఔషధము, ప్రశస్తమయినదిగా కనుగొనబడినది.

. హకీం అండ్ వైద్, పిటి. ఎ. ది. శర్మ, బిలాటీ షరీఫ్:—సంక్రమణపుచేష్టలవలన కలిగిన సంకటములకు యీ ఔషధము గ్యారంటీయైన నివారిణి ఈ ఋతువు అఱుకువను విదక్షణలేకుండ యెప్పుడు వాడవచ్చును.

హకీం ఎ. వాహ్, ఖాన్, జహంగిరాబాదు:—అతిమూత్రవ్యాధికి, ధాతుపుష్టిలోపమునకు మీ ఔషధము అద్భుతముగా పనిచేయును.

కె. ఎల్. గుప్తాగారు, బి. ఏ., కరాచీ:—ఈ ఔషధము నా తూకమును హెచ్చించినది. ఇది మంచి రక్తమును వృద్ధిచేయును.

వివరములకు:—మేనేజరు: The Manager,

DARUL - SHAFA GOLIAN (REGD.) A. V. M. BATALA. PUNJAB.

దరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. వి. యం., బాటాల, పంజాబు.

సింధురాష్ట్రంలో విధ్వంసకులకు హెచ్చరిక

—(11)—

సరిహద్దు రాష్ట్రాలలో కల్లుంగుణాణములవద్ద పికెటింగు

రాష్ట్రంలో పోలీసుల కాల్పులు

కరాచీ, ఆగస్టు 29:—

నిప్పు మూలమున ఏ ఆస్తినైనను నష్టపరుచేవారికి తుపాకితో కాల్చివేయుట జరుగుచున్నదని హెచ్చరిస్తూ కరాచీ జిల్లా మేజిస్ట్రేటు ఒక ప్రకటన గావించెను. శాంతికి భంగం కలుగకుండునట్టి అల్లరులను ప్రభుత్వము యింతవరకు లెక్కచేయకుండెను. కాని నిన్న రాత్రి జనులు ఒక ట్రాము బండికి తగులబెట్టి పోలీసులపై రాళ్లురువ్విరి. సైనికులను కూడా వారు ఎదుర్కొనిరి. ఇక ముందట ఎట్టి అల్లరులు జరిగినను పోలీసులు తమ చర్యలు కైకొనగలరని మేజిస్ట్రేటు హెచ్చరించెను. నగరం ఊరేగింపులు 144 సెక్షను క్రింద నిషేధింపబడెను.

రాంబాగ్‌లో యీ దినం సాయంత్రం జరిగిన బహిరంగసభను పోలీసులు చెదరగొట్టి ముగ్గురు విద్యార్థులను అరెస్టుచేసిరి.

జాతీయ పతాకం ప్రతిష్ఠించ యత్నించిన శ్రీ లాల్‌ఖాన్ అను కాంగ్రెసువాదిని అరెస్టుచేసిరి. ఆతనికి మేజిస్ట్రేటు రు 20 జరిమానా ప్రత్యామ్నాయంగా 10 రోజుల కఠినశిక్ష విధించెను.

పెషావరులో కల్లంగల్ల పికెటింగు

పెషావరు, ఆగస్టు 29:—

సరిహద్దు రాష్ట్రమున కల్లంగల్ల పికెటింగు ప్రారంభమై నేటికి 15 రోజులు ముగిసినది. రెడ్‌షర్టులు యీ పికెటింగు పనిని కడు శాంతంగా సాగిస్తున్నారు.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు తనఅనుచరులతో సిరిదియా కేంద్రంలో నిన్న ప్రారంభించిన సమాలోచనలు యీవాళ ఉదయము సాగింపబడెనని. వారి నిర్ణయములు ప్రకటింపబడలేదు. (అ. ప్రే.)

బీహారులో పరిస్థితి

పాట్నా, ఆగస్టు 27:—

బీహారు ప్రభుత్వం యీ క్రింది ప్రకటన గావించియున్నది.

శాంతిస్థాపన కార్యమందు ప్రజల సహకారము ప్రభుత్వమునకు లభించిన మరికొన్ని దృష్టాంతాలు తెలియవచ్చెను. ఆగస్టు 22-వ తేదీని సమస్తిపూరువద్ద రైలు మార్గం చెడగొట్ట యత్నించిన విధ్వంసకులను గ్రామస్థులు అటకాయించి పారదోలిరి.

కడచిన రోజులలో యీ క్రిందిచోట్ల అల్లరులు జరిగినట్లు తెలిసెను. మాంఘీరు జిల్లాలో ప్రస్రాహా అను బి. యన్. రైల్వే స్టేషను ముట్టడించిన సంపుమీద పోలీసులు తుపాకులు ప్రేల్చిరి. ఇద్దరు మరణించిరి. అదే స్థలమునకు కొంత సమీపంగా రైలుకట్టను తెగగొట్టుటకు యత్నించిన వారిని చెదరగొట్టుటకు తుపాకులు ప్రేల్చవలసివచ్చెను. 4 గురు చంపబడిరి. ముగ్గురికి గాయాలు తగిలెను.

మాన్సీలో యింజన్లసోదాలు జరుపబడిన సమయమున ఒకవ్యక్తి తుపాకితో చంపబడెను.

ఆగస్టు 23 వ తేదీని ముజఫర్‌పూరు జిల్లా పారు పోలీసుస్టేషను చుట్టుముట్టిన జనసమూహం మీ పైనికులు తుపాకులు ప్రేల్చుటవల్ల యిద్దరు చనిపోయిరి. ముగ్గురు గాయపడిరి.

దివ్యమైన తరుణము

మీరు న్యూగోల్డును దాని ఆభరణములను యింకనైనా కొనుటకు ముందు ఉచితముగా పంపబడు మా ఫ్యాన్సీ ఆభరణముల ఏజన్సీమరతులకు వ్రాసికొనుట మంచిది. ఒక మెడగొలుసు, ఒక జత గాజులు, ఒక జత చెవిపోగు, రెండు బొంబాయి ఫాషన్ ఫాన్సీ ఉంగరములు కావలసినవారు పోస్టేజికి ప్యాకింగుకుగాను రు 0-8 0 స్టాంపులను గాని లేక మనియార్డరుగా గాని పంపగలరు.

గ్యారంటీ:—ఏజంట్లు ఆ ఆభరణములను ఎప్పుడైనను పూర్తిగా వాపసుచేయవచ్చును. ఖాతాదారులు వారు వాడిన ఆభరణములను సంపూర్ణంగా సగంధరకు వాపసుచేయవచ్చును.

The General Commercial Agency (A. P. Mt) Batala (Punjab) N, W. Rly.

మహా సూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
సీసా 1-కి రు. 5.
ఆర్య రసాయనశాల, ముక్త్యాల.

బ్రిటిషు ఉద్యోగులను చంపిన నేరస్థుల ఆచూకీ నొసగువారికి బహుమతి

ఆగస్టు 18 వ తేదీని పుట్వాస్టేషనులో రాయలు వైమానికులను యిద్దరు కేవడియను ఆఫీసర్లను చంపిన నేరస్థుల ఆచూకీ మొదట నొసగువారికి రూ. 50.0 వరకును, ఆగస్టు 18 వ తేదీని మర్గోరావద్ద నొక బ్రిటిషు ఆఫీసరును సలుగురు ఉద్యోగులను, ఒక ఆంగ్లో ఇండియను ఉద్యోగిని చంపిన నేరస్థుల ఆచూకీ తెలిపేవారికి రూ. 5000 వరకును బహుమతి యివ్వబడునని బీహారు ప్రభుత్వం ప్రకటించి యున్నది.

సంయుక్తరాష్ట్రమున కాల్పులు

లఖ్నో, ఆగస్టు 29:—

సంయుక్తరాష్ట్రమున పరిస్థితులు నెమ్మదిగాంచుచున్నవి. కొద్దిచోట్ల మాత్రమే అల్లరులు జరిగెను. అని శనివారం రాత్రి వెలువడిన ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

బృందావన్‌లో నొకపోలీసుస్టేషనును ముట్టడించిన సంపుమీద తుపాకులు ప్రేల్చబడెను. ఒకడు చంపబడెను. ముగ్గురు గాయపడిరి. బెనారెసులో తప్ప తతిమ్మ చోట్లలో ఎక్కడను సంభవాలు లేవు. బెనారెసులో సుమారు వెయ్యిమందిగల సంపు మొదట నొక రైల్వేస్టేషనును తరువాత పోలీసుస్టేషనును ముట్టడించిరి. వారిని పోలీసులు తుపాకులు ప్రయోగించి చెదరగొట్టిరి. 14 మందికి తీవ్రగాయాలు తగిలెను. ఇద్దరికి కొద్దిగా గాయాలు తగిలెను. రాష్ట్రమున తతిమ్మస్థలములందు పరిస్థితి శాంతంగా నున్నది.

మధ్యరాష్ట్రస్థితిగూర్చి ప్రభుత్వప్రకటన

నాగపూరు, ఆగస్టు 29:—

మధ్యరాష్ట్రంలో గత 48 గంటలలో పరిస్థితులు పూర్వంకంటె శాంతంగా నుండెను. శాంతిస్థాపనకై ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల విషయమున ప్రజలు విశ్వాసం జూపుచున్నారు అని మధ్యరాష్ట్ర ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

చిమూర్, ఆష్టీలందు జరిగిన దౌర్జన్యాల విషయమున దర్యాప్తు జరిగి చాలామంది అరెస్టుచేయబడియున్నారు.

గత కొన్ని రోజులలో కళాశాలకు హాజరైన విద్యార్థుల సంఖ్య కొంతతగ్గినది. చిమూరుపై విధించిన సాముదాయిక జరిమానాలో మొదటి రెండు రోజులలో 20 వేల రూపాయలు వసూలైనది. తక్కిన మొత్తం త్వరలో వసూలగుచున్నది. విధ్వంసకుల చర్యలమూలమున నష్టపడిన మరికొన్ని గ్రామాలకు కూడా సాముదాయ జరిమానాలను విధించుటకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

ప్రభుత్వ సలహాలను ఉత్తరువులను లక్ష్యపెట్టకుండా చట్టవిరోధముగా వార్తలను ప్రకటించిన మజూర్ (ఛాండా) సారథి (జబ్బల్పూరు) పత్రికల ప్రచురణను ప్రభుత్వం 6 మాసాలవరకు నిషేధించినది.

చట్టిస్గర్‌లో నొక ప్రభుత్వగిడ్డంగి తగులబెట్టబడెను. కొన్ని పట్టణాలలో కాంగ్రెసు ఉద్యమ ప్రచారమునకై చిన్న ఊరేగింపులు జరుగుచున్నవి. అని ప్రభుత్వ ప్రకటన తెలిపెను.

అల్లరులు చేసినవారికి శిక్ష

జబ్బల్పూరు, ఆగస్టు 28:—

జబ్బల్పూరులోను పనగర్‌లోను నిన్న 5 మంది అరెస్టు చేయబడిరి. అల్లరులందు పాల్గొన్నందుకు యిప్పటికి 40 మందికి 6 నెలల నుండి 12 నెలలవరకు పలుశిక్షలు విధింపబడెను.

జబ్బల్పూరులో యింకా పాఠశాలలకు హాజరగు విద్యార్థులసంఖ్య హెచ్చలేదు.

సాగరుజిల్లా గర్హకోటలో నొక పోలీసుస్టేషను ముట్టడించి అచ్చటి సిబ్బందిమీద రాళ్లు రువ్వినందుకు సుమారు 40 మంది అరెస్టు చేయబడిరి.

బొంబాయి:

బొంబాయిలో సౌమ్యస్థితి

బొంబాయి, ఆగస్టు 29:—

బొంబాయిలో యీ దినం పరిస్థితి అన్నిచోట్ల శాంతంగా నుండినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

ఆక్షేపణీయమగు కరపత్రాలు పంచినందుకు ముగ్గురు పోలీసులచే యీ వాళ్ల అరెస్టు చేయబడిరి. ఫ్యాక్టరీపనికి వెళ్లకూడదని యితర కార్మికులను నిర్బంధపెట్టిన నేరమునకై 10 మంది పనివారు అరెస్టు చేయబడిరి.

బెంగాలు

ఢక్కాలో దోపిడి

ఢక్కా, ఆగస్టు 29:—

ఈ వాళ్ల ఉదయం ఒకసంపు నారాయణగంజ్ కొన్ని అంగళ్లలో ప్రవేశించి విలువైన యితరవస్తువులను లూటీచేసిరి. పోలీసుదళము సకాలమునవచ్చి లూటీచేసిన వస్తువులను చాలావరకు తిరిగి వశపరుచుకొనగలెను. స్థానిక విద్యాసంస్థల కొన్నిటిలో జరుగుచున్న విద్యార్థుల సగంసమ్మె ఇంకా సాగుచున్నది. యూనివర్సిటీ ప్రాంగణపరిధిలను బారిపనులకు వెళ్లనీయకుండా విద్యార్థులు పికెటింగు చేసిరి. రెండుచోట్ల పికెటింగు మూలమున ఇంగ్లీషు పరీక్షలు జరుపకలుగలేక పోయెను.

నిన్న సాయంత్రం ఒక సంపు కొన్ని సినిమాలను నిర్బంధముచేసి మూయించెను.

శ్రీమతి రామేశ్వరి నెహ్రూ అరెస్టు

అఖిలభారత హరిజనసేవా సంఘ ఉపాధ్యక్షురాలు

లాహోరు, ఆగస్టు 29:—

అఖిలభారత హరిజన సేవా సంఘ ఉపాధ్యక్షురాలును, అఖిలభారత మహిళాసభ మాజీ అధ్యక్షురాలును అగు శ్రీమతి రామేశ్వరి నెహ్రూగారు దేశరక్షణ నిబంధన 129 క్రింది యీవాళ మధ్యాహ్నం అరెస్టుచేయబడిరి.

కాంగ్రెసు నాయకుని ఆస్తి జప్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 29:—

శ్రీ చందూలాలు అను కాంగ్రెసునాయకుని చరాస్తి యీవాళ ఉదయమున పోలీసులు జప్తుచేసిరి. శ్రీ చందూలాలుగారు 30 రోజులలో పోలీసులకు వశపడవలెనని నోటీసు డార్యాగంజ్‌లో ఆతని యింటికి అంటించబడెను.

బొంబాయికాంగ్రెసువాదులకు నోటీసు

బొంబాయి, ఆగస్టు 29:—

శ్రీ పురుషోత్తందాస్ త్రికందాస్, శ్రీ వి. శర్మగార్లు ఒకనెలలోగా పోలీసులకు వశపడవలెనని బొంబాయి రాజధాని మేజిస్ట్రేటు ఒక ప్రకటన జారీచేసెను. వారి ఆస్తిని పోలీసులు జప్తుచేసిరి. (అ. ప్రే.)

మ॥ రా॥ లలో అల్లరులు

బార్ అసోసియేషనువారు విచారణ జరుపవీలులేదు

మ॥ రా॥ ప్రభుత్వ ప్రకటన

నాగపూరు, ఆగస్టు 29:—

మధ్యరాష్ట్రములలో జరిగిన అల్లరుల విషయమై హైకోర్టుబార్ అసోసియేషను వారు విచారణ జరుపదలచినట్లు మ॥ రా॥ ప్రభుత్వమువారికి తెలియవచ్చినది. యిట్టి విచారణ జరుపుటకు బార్ అసోసియేషను తగిన సంస్థకాదనియు, ఇట్టి విచారణకు తాము అనుమతి యొసంగరనియు నేడు ప్రభుత్వమువారొక ప్రకటన గావించుచున్నారు. అల్లరుల విషయమై ప్రభుత్వమువారు విచారణ జరుపదలపలేదనియు, ప్రజల కేమైన కంప్లెయింట్లున్నచో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికిగాని, ఇతర అధికారులకు గాని తెలుపుకొనవచ్చుననియు, లేదా కోర్టులలో దావాలు వేయవచ్చునని ప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రే.)

కొలంబోలో నిర్బంధాలు

కొలంబో, ఆగస్టు 29:—

సింహళమునందు తెలిగ్రాఫ్ తీగలు తెంచుట మున్నగు నేరాలకు కొరడాదెబ్బల శిక్ష విధించుచు డిఫెన్సునిబంధనలు నిర్ణయించబడెను. కొలంబోలో బహిరంగసభలు చేయదలిస్తే 14 రోజులు ముందుగ మంత్రిగారి అనుమతి పొందాలని శాసించబడెను. (అ. ప్రే)

ఇండియాలో రేడియో టైము మార్పు

ఢిల్లీ, ఆగస్టు 29:—

ప్రభుత్వంవారు సెప్టంబరు 1-వ తేదీ నుండి వేళ మార్చినందున ఆలిండియా రేడియోవారు గూడ తమ ప్రసారముల వేళలు, మీటరులు కొన్ని మార్చవలసి వచ్చింది.

మధ్యాహ్నం హిందూస్థాని వార్తలు 12-45 గ. బదులు 12-57 గ. లకు చెప్పబడును. సాయంకాలం 6 గ. బదులు 6-30 గ. ఇంగ్లీషు, 6-45 గ. బదులు 6-40 గంటలకు హిందుస్థానీలో వార్తలు తెలుపబడును. ఇతర సమయములందు ఇంగ్లీషు హిందూస్థానీ, బి. బి. సి. రిలే వార్తల వేళ మారదు.

ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మదరాసు నుండి ప్రచారం చేయబడును. పార్టు వేవు 41 మీటరుబ్యాండు ఉదయం పూట 49 మీటరు బ్యాండుగను, అదనపు దక్షిణ ఇండియా సర్వీసు యిపుడు 25 మీటరుపైన వస్తున్నది. యికముందు 41 మీటరుపైని వచ్చును. ఈమార్పులు 1 వ తేదీ మంగళవారంనుండి జరుగును.

సర్ రామస్వామిమదల్యారు గారు

లైరో, ఆగస్టు 30:—

సామ్రాజ్య యుద్ధమంత్రివర్గంలో భారతీయ ప్రతినిధులను సర్ రామస్వామిమల్యారు, నవనగరు జామసాహెబుగారు లండను పోయి కైరోలో దిగిరి.

రష్యా యుద్ధము

(1 వ పేజి తరువాయి)

ధ్వంసం చేయుచున్నారు. గత మూడు దినములలోను ఇచట 18 గ్రామాలను రష్యనులు ఆక్రమించిరి. వేలకొలది జర్మనులు మరణించిరి. చాలా ఆయుధ సామగ్రి జర్మనులవద్దనుండి పట్టుకొనబడెను.

ప్రోక్లాదనయావద్ద రష్యను విజయం

ప్రోక్లాదనయాకు దక్షిణంగా ఉన్న ఒకచోటును జర్మను సేనలు గత 48 గంటలలోను ఆక్రమించుకొని యుండెను. ఆప్రాంతము నుండి జర్మనులు రష్యనులచే తరిమివేయబడిరి.

స్టాలినోగ్రాడు యుద్ధం

యూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—గత మాసం దినములనుండి పజనుల కొలది డివిజనుల సేన ఉభయ పక్షములను తీవ్రముగా డాన్ నదివలయమువద్ద పోరాడెను. గత 10 దినములనుండియు డాన్ నదికి వాల్గా నదికి మధ్య యుద్ధరంగ మంతకంతకు విస్తరించుచున్నది. గత బుధవారం, గురువారం యుద్ధం చాలా విషమావస్థకు వచ్చెను. 100 జర్మను టాంకులు స్టాలినోగ్రాడు నగరములోనికి చొరబడుటకు సిద్ధమయ్యెను. కాని, జవరలు గోరెవికు అను రష్యనుసేనాని నాయకత్వమున క్రొత్తగా రష్యనుసేన సరియైన తరణంలో పంపబడెను, అందువల్ల డాన్ నదికి వాల్గానదికిమధ్య జరుగుచున్న యుద్ధము రష్యనులకు అనుకూలంగా పరిణమించినది. వందలకొలది రష్యను టాంకులు పోరాడుచున్నవి. జర్మనుసేన సంఖ్యాబలము హెచ్చుగానే యున్నది. అయినను జర్మనులు గతవారంరోజులను ండి యుయుద్ధంచేసి అలసియున్నారు.

క్లెట్సుకాయావద్దనుండి కోటెలింకోవో వరకున్ను, స్టాలినుగ్రాడు వరకున్ను విస్తరించిన త్రికోణక్షేత్రములో ప్రస్తుతం జరుగుచున్న యుద్ధమువల్లనే స్టాలినోగ్రాడుయొక్క భవిష్యత్తు నిర్ణయంకావలెను. క్లెట్సుకాయా ప్రాంతంవద్దనున్న రష్యను సేనలను జర్మనులు కదలించలేకుండాఉన్నారు. యుద్ధఖైదీలుగ పట్టుకొనబడిన జర్మనుసైనికులు చెప్పినదానినిబట్టి యీజిల్లాలోనున్న జర్మను పటాలములు కొన్ని జూలైమాసంలో ఇచటకు తీసికొనిరాబడెనని తెలియుచున్నది.

మధ్యరంగంలోను ఉత్తరరంగంలోను జర్మనుసైనిక శ్రేణి ఎక్కడెక్కడ దుర్బలంగాఉంటే అక్కడక్కడ ముందుకుపోచుకొనిపోవుటకు రష్యనులు ప్రయత్నించుచునేయున్నారు. అందువల్ల లెనిన్‌గ్రాడు రంగంలోను బ్రియాన్సుకువద్దను రష్యను సేనానియగు జుకోవుగారు శత్రువుపై దండయాత్ర సాగించుచున్నారు.

కెజెవువద్ద గత 9 మాసములనుండియు పోరాటం జరుగుచునేయున్నది. అందువల్ల జర్మనులు అచట ప్రతియింటిలోను ఫిరంగులను అమర్చిరి.

వొరొనెజ్‌వద్ద రష్యనులు కదలకుండా పోరాడుచున్నారు. జర్మనులకు అది సాధ్యమగుటలేదు.

కాకసస్‌రంగములో జర్మనులు కొండలవెంట ప్రాకులాడుచు కాస్పియనుతీరమునకు చేరవలెనని యత్నించుచున్నారు. బాకూవద్దనున్న కిరసనాయిలుగనులలో పని అతివేగంగా జరుగుచున్నది.

వాల్గా రష్యనుచేతులలో ఉంటే అది రష్యనులకు జీవనాడివంటిది. అది జర్మనుల చేతులలో చిక్కితే రష్యనులకది ఉరితాడువంటిది కనుక వాల్గానదిమార్గం జర్మనులచేజిక్కకుండా రష్యనులు పోరాడవలెను.

మాస్కోకు సైనెర్తిగా రష్యను విజృంభణము

బర్లిను, ఆగస్టు 29:—

జర్మను రేడియో నేడు శనివారం రాత్రి యిట్లు ప్రకటించెను:— సూస్కోకు పైబుతిగా 110 మైళ్ల దూరములోనున్న కలూగా వద్ద పెద్ద రష్యను టాంకుదళములు దండెత్తి వచ్చి జర్మను సైనికశ్రేణులను ఛేదించుకొని ముందుకుపోగల్గెను. ఇచట రష్యనుసేనాని యను జూకోవుగారు మరొక 6 గ్రామములను జర్మనులవద్దనుండి తిరిగి ఆక్రమించుకొనగల్గెను. తరచు ఉభయసేనలున్నూ కలియబడి పోరాడుచున్నవి. జర్మను లిచటి గ్రామాల నన్నింటిని ఫిరంగులతో బందోబస్తు చేసియున్నారు.

కాలినిను రంగము.

కాలినినురంగములో జర్మను లొకనిదిని దాటుటకై యత్నించుచుండగా, ఆ జర్మనుసేనను రష్యనులు చెనకకు తరిమివేసిరి.

మోజ్జాకువద్ద జర్మను అపజయము

దక్షిణమున కాకసస్ పర్వతప్రాంతములో మోజ్జాకు ప్రాంతంలో జర్మనులొక నదిని దాటుటకు యత్నింపగా వారి ప్రయత్నము విఫలమయ్యెను.

క్లెట్సుకాయా కోటెలింకోవోవద్ద పోరాటం

క్లెట్సుకాయావద్ద ఒకఇటాలియను కాల్బలపు డివిజను ఓడింపబడెను. 680 మంది రష్యనులచే యుద్ధఖైదీలుగా పట్టుకొనబడిరి

కోటెలింకోవోకు ఈశాన్యంగా చాలా తీవ్రపోరాటంజరిగెను. 12 జర్మను టాంకులున్నూ రెండుజర్మను కాల్బలదళములున్నూ నాశనంచేయబడెను.

స్టాలినోగ్రాడువద్ద గత శుక్రవారంనాడు జర్మనులు ఒక్కఅడుగైనా ముందుకుపోలేదు. జర్మను సేనలు అలసినవి. సప్లయిలు సరిగా రావడంలేదు. కాని, వాల్గానైపుకు ఎంతనష్టమైనా భరించి ముందుకుపోవలెనని యత్నించుచున్నారు. కొత్తజర్మను రిజర్వు సేనలు వచ్చుచుసేయున్నవి. రష్యనులు ఎదురుదాడికిపక్కవగా సాగించిజర్మనులను అరికట్టుచుసేయున్నారు.

శత్రు నౌకల ముంపు

లండను, ఆగస్టు 29:—

మధ్యధరా సముద్రమున బ్రిటిషు జలాంతర్గాములు ఒకపెద్ద టాంకరు నౌకను, ఒక సప్లయి నౌకను ముంచి, మరి మూడింటిని చెడగొట్టినవని అధికారులు ప్రకటించిరి.

తూ॥ గనోక్సోల్ అన్నిచోట్ల దొరకును
అన్నిసెగలను అద్భుతముగా తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

"వివేకవతియగు బాలికకు
(నవీన) మార్గదర్శిని....."

రికార్డు మినియేచర్ రిస్టువాచి

"రికార్డు" దృఢముగా నిర్మింపబడినది. అందమైన డిజైనుగలది. ప్రమోజనము అందముతోడు వివేకవతియగు ప్రతిబాలికకు యిది మిక్కిలి తృప్తికరముగా నుండును. డిజైనులోను, కాలము సూచించుటలోను, ఆకారములోను, మనుగడలోను యిది నవీనయంత్రకారుల శిల్పనైపుణ్యమునకు తార్కాణముగా నుండును.

ప్రశస్తమైన కీలెస్ లివర్ మూవుమెంటు, నాన్‌మాగ్నెటిక్ ఎస్కేపుమెంటు, కాంపెన్‌సేటింగ్ నివరాక్సు హెయిర్‌స్ప్రింగ్, 15 నిడివైన రూబీజాయలున్న, అందమైన కేసులు, యెన్నో మంచి ఆకారములలో దొరకును. 3 సం॥ గ్యారంటీ. రోల్డుగోల్డు రూ. 65/- పురుషులకు రూ. 80/- ప్యాకింగ్, పోస్టేజి అధికం.

KHADER & YOUSUF BROS.,
GOVERNMENT CONTRACTORS
58/59, ARATTAN BAZAAR ROAD, MADRAS.

విశాఖపట్టణం బాంబులకు భయపడలేదు

"మా నె. 1 తాయిత్తును తెప్పించుకొనిన 12-వ రోజునే నా కొక మంచి ఉద్యోగము దొరకెనని మీకు తెల్పుట కెంతయు సంతసించుచున్నాను. తాయెతు నాకు శుభమును చేకూర్చినది. నా కిప్పుడు యెట్టి మనోవిచారములు లేవు. ఏప్రిల్ 6-వ తేదీన విశాఖపట్టణము హార్బరులో బాంబులు పడినప్పుడు నా కాట్టిభయము కలగలేదు.
(సం.) టి. యన్. సారంగపాణి,
విశాఖపట్టణము, 7-6-1942.

అన్నివిధములను అపాయములనుండి రక్షింపబడుమన్న వేలకొలది మంది ప్రజలలో వీరొకరు—వారిలో చాలామంది పెద్ద, పెద్ద మిలిటరీ పదవులలో నున్నారు. కాప్టెన్ యస్. బి, కాప్టెన్ యం. యం. గార్లు ప్రత్యేక తాయిత్తులను తెప్పించుకొని మిలిటరీ పనులలో అనుకూలమగు ఫలితములను పొందిరని తెల్పిరి. వారి లేఖలను ప్రకటించలేదు. కాని, పరీక్షించు కొనవచ్చును.

నవరోజీ అవసరము యిప్పటికన్న మున్నెన్నడు కలుగలేదు. నేడు 75,000 ల మందికంటె హెచ్చు ప్రజలు యీ నవరోజీ రక్షణక్రింద నున్నారు. మీరుకూడ ఆదే విధముగా దాని రక్షణను పొందవచ్చును.

నవరోజి-ప్రత్యేక విజయతాయెత్తు

గొప్ప మహాత్మ్యముగల యీ తాయెత్తువల్ల
కలుగు బహుప్రయోజనములలో యివి కొన్ని:

ప్రమోషను, ఉద్యోగము, పరీక్ష, వివాహము, వ్యాజ్యము, విజయము, రూపము, అనుగ్రహము, ఆర్థికలాభము, శారీరకబాధలు, కుటుంబ అన్యోన్యత, మొదలైనవి. ప్రస్తుత పరిస్థితులకనుగుణ్యముగా తయారుచేయబడినది. యీ తాయెత్తులను ధరించువారిని, దేవతాశక్తులు యెల్లవేళ యందును కాపాడుచునే యుండును.

మరా:—అర్థరు యిచ్చునపుడు కావలసిన తాయెత్తు నెబరు ఖరీదు ఉదహరింపబడు. ఏయుద్దేశ్యమునకైనదీగూడ తెలుపవలెను. పూర్తిసొమ్ము ముందుగ పంపినచో పోస్టేజి ఉచితము. వీ. పి. పి. ద్వారా అయినచో రు 0.8-0 అధికము.

నెం. 1 విజయతాయెత్తు: 1 సంవత్సరమువరకు రక్షణ యొసగును. ఏదో ఒక యుద్దేశ్యమును తెలుపవలెను. (నలుచదరపు వెండి గొట్టములో) రు. 10

నెం. 2 విజయతాయెత్తు: 5 సంవత్సరములవరకు అన్నియు చేకూర్చునది. (వెండి, బంగారు, గిల్టుగొట్టములలో) రు. 35

నెం. 3 విజయతాయెత్తు: పైతాయెత్తు నకువలెనే పనిచేయును. కాని కుటుంబములోనివారందరికి పనిచేయును. (వెండి, బంగారు, గిల్టుగొట్టములలో) రు. 80

ఇంకను యెక్కువ నిదర్శనము

బర్మాకాదిశికుడు రక్షింపబడెను

"నీను యిప్పుడు మీతాయెత్తు మహత్త్వమువల్ల కలకత్తాకు బదిలీచేయబడితిని. రంగూనును వదిలి వచ్చివేయునపుడు కూడ యేవిధమగు కష్టములకు గురికాలేదు. నేను దాని యొక్క శక్తిని తెలుసుకొని నా స్నేహితులకు కూడ శిఫార్సుచేసితిని."

(సం.) కె. వాసుదేవన్, రంగూన్ సెక్షన్, మెసర్సు మాకినన్ మాకెంజీ అండ్ కో., కలకత్తా. 7—4—42.

ఒక స్వామి పొగడ్త

"మీరు స్వామి సురేశ్వరానంద భారతిగారికి దయాపూర్వకముగా పంపిన తాయెత్తును ది 1942 సం॥ జూన్ 3-వ తేదీనుంచి వాడుచుండిరి. దానిని వాడుటవలన వారు పెక్కండ్ర ప్రేమ, గౌరవములను జూరగొనిరి. మీరు చూపిన దయకు, దానివలన పొందిన ప్రయోజనములకు హృదయపూర్వకవందనములు.
తనతపోశక్తి వృద్ధిచేయుటకు మీరు కాయశక్తుల తోడ్పడవలసినదిగా స్వామి మిమ్ము కోరుచున్నారు.
ది 24—6—'42.

రక్షణలేకుండ యుండుటెందులకు?

ఆధ్యాత్మిక చింతగలవారు, తమ కోరికలను సిద్ధింపజేసుకొనుటకుగాను నవరోజీ సాయమును, రక్షణను అపేక్షించిరి. యీ పైలేఖ అందుకు తార్కాణము. అది మైసూరు శృంగేరి మఠమునకు చెందిన 71 సంవత్సరములు వయసుగల ఒక వృద్ధస్వామిగారిది. సాధు టి. యల్. వాస్వానిగారు సింధులో ఒక సుప్రసిద్ధ యోగిపుంగవుడు—నవరోజీ భక్తుడు—యీ నవరోజీని వాడుటవలన తన ఆధ్యాత్మిక శక్తి వృద్ధిజెందెనని పలుమారులు వ్రాసెను.

మీకు, మీ కుటుంబమునకు ఒక విజయ తాయెత్తును తెప్పించుకొనుడు. యుద్ధములో చేరిన మీ స్నేహితునకొకటి కానుకగా నొసంగుడు. ప్రతి క్షణము అతనికి దాని రక్షణ కావలెను. కొలది తాయెత్తులు మాత్రమే యున్నవి. అందువలన ముందుగా వ్రాసుకొనువారికే పంపబడును. నవరోజీతో పాటు, విజయ తాయెత్తును కూడ నొక దానిని కలిగియుండవలసినదని నవరోజీ భక్తుల కందరకు మా సలహా. ఈ తాయెత్తును కల్గియున్న వారందరు యెట్టి విపత్తునకు భయపడ నక్కరలేదు.

వందలకొలది యిట్టి యోగ్యతాపత్రములను చదవ గోరువారు నవరోజీ తాయెత్తుయొక్క యితర వివరములతో పాటు 96-పుటల పుస్తకము తెప్పించుకొనవచ్చును. ఈ పైలేఖలు యీ మధ్యనే, మేము కోరుండగనే పంపబడినవి. అవి యదార్థమయినవి.

గ్యారంటీ

ప్రతి విజయతాయెత్తు, అది మహాత్మ్యము లేనిదని బుజువుచేసినచో, పూర్తి ఖరీదు వాపసు చేయబడునను గ్యారంటీతో యివ్వబడుచున్నది. ఇతర నిదర్శన మేమియు నక్కరలేదు.

పీలైనచో జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

HABIBULLAH SAHEB, "NAVROZ LODGE," BANDRA, BOMBAY
TELEPHONE 89196. TELEGRAMS "CHARM."

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.